# భద్రాచలం అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**కరకట్ట పున:నిర్మాణ పనులను వెంటనే చేపట్టి భద్రత కల్పించాలి**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు సిపిఎం ప్రతినిధి బృందం వినతి**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి25(నినాదం)**

భద్రాచలం అభివృద్ధికి నిధులు కేటాయించి భద్రత, భరోసా ఇవ్వాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సిపిఎం ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేసింది. భద్రాచలం పట్టణాన్ని పోలవరం ముంపు నుండి కాపాడేందుకు కరకట్ట పున:నిర్మాణ పనులను వెంటనే చేపట్టి భద్రాచలం పట్టణానికి భద్రత కల్పించాలని ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాలలోనే ఐదు గ్రామ పంచాయతీల విలీనంపై తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 27వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు భద్రాచలం పర్యటనకు రావటాన్ని స్వాగతించారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి తగినన్ని నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. రామాలయం అభివృద్ధి భద్రాచల పట్టణ సుందరీకరణకు 580 కోట్ల రూపాయల ప్రతిపాదన వచ్చిన నేపథ్యంలో ఆ మొత్తం ఒకేసారి మొత్తం విడుదల చేయాలని తెలిపారు. మాడవీధుల అభివృద్ధిలో స్థలాలు కోల్పోయిన పేదలకు న్యాయం చేయాలన్నారు. హామీ ఇచ్చిన ప్రకారం ఇంటి స్థలాలను శ్రీరామనవమి రోజునే ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే స్థల గుర్తింపుతో పాటు భూ సేకరణ సైతం అధికారులు పూర్తిచేసిన నేపథ్యంలో వెంటనే సేకరించిన భూమిని పేదలకు అందివ్వాలన్నారు.

**ప్రభుత్వ ఇసుక రీచ్‌ను వెంటనే ప్రారంభించాలి**

ఆరు సంవత్సరాలుగా భద్రాచలం కేంద్రంగా ఇసుక రీచ్ ప్రారంభం కాకపోవటానికి ప్రధానంగా అధికార పార్టీకి చెందిన నాలుగు వర్గాలు నాలుగు గిరిజన సొసైటీలను నమోదు చేసుకోవడమేనని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మంత్రులు జోక్యం చేసుకొని భద్రాచలం కేంద్రంగా ప్రభుత్వ ఇసుక రీచ్‌ను ప్రారంభించి పట్టణ ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని కోరారు.

**భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్ల మరమ్మతులు చేపట్టాలి..**

భద్రాచలం నుండి వెంకటాపురం వరకు వంద కిలో మీటర్ల మేర రహదారులు పూర్తిగా ధ్వంసం అయిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి శ్రీరామ నవమి రోజునే పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలనీ, రోడ్లు ధ్వంసం అవడంతో అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి కూడా లేదని,అందుకని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతినిధి బృందంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**గద్వాల బ్యూరో మార్చి 25 (నినాదం )**

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పేర్కొన్నారు బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం సహకారంతో ఐడిఓసి సమావేశపు మందిరంలో తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి అనేక మంది విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా పాల్గొని తమ వాణి వినిపించారు. మానవ హక్కులు, వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ పై నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సుమారు 193 దేశాలు ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలుగా ఉన్నాయని, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని, విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దవచ్చనీ, వారికి నాయకత్వ లక్షణాలు, వాదన నైపుణ్యాలు మరియు అంతర్జాతీయ సమస్యలపై అవగాహన కలుగుతుందన్నారు. ఇప్పటికే ఆయా దేశాల్లో బ్రిక్స్, జి20, జి8, వరల్డ్ ఎకనామిక్ ఫోరం, ఏషియన్ సమ్మిట్ వంటి అనేక సమావేశాలు వివిధ సందర్భాల్లో నిర్వహిస్తున్నారని, ఈ సమావేశాలు జరిగినప్పుడు విద్యార్థులు వాటి గురించి తెలుసుకోవాలన్నారు.

అంతర్జాతీయ వేదికలపై ఆయా దేశాలకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులుగా ఈ మీటింగ్ లో పాల్గొంటున్నందున విద్యార్థులు శాంతియుతంగా, బాధ్యతతో, గౌరవంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని సూచించారు. ప్రపంచ శాంతి మరియు అభివృద్ధికి ఉపయోగపడే విధంగా చర్చలు జరపాలన్నారు. అలాగే విద్యార్థులు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, ఇండియన్ ఫారెన్ సర్వీస్ వంటి ఉన్నత స్థాయి సివిల్ సర్వీసుల్లో చేరి దేశం తరపున అంతర్జాతీయ స్థాయిలో జరిగే సమావేశాలకు ప్రాతినిధ్యం వహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా నుంచి ఎంపికైన 11 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి వెళ్లనున్నారని తెలిపారు. అనంతరం వివిధ దేశాల ప్రతినిధులుగా పాల్గొన్న విద్యార్థులు తమ దేశాల సమస్యలపై చర్చిస్తూ, మానవ హక్కులు, పర్యావరణ పరిరక్షణకు, కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ, సోషల్ ఫోరం తరపున జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో మైఖేల్, సోషల్ ఫోరం ప్రతినిధులు లక్ష్మీనారాయణ, ప్రతాప్, నరసింహులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన పోలీసు కమిషనర్

**రైతులతో ముచ్చటించిన సీపీ సాయిచైతన్య**

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 25 (నినాదం)**

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును పోలీసు కమిషనర్ సాయిచైతన్య బుధవారం సందర్శించారు. మార్కెట్ యార్డులో పసుపు విక్రయదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి మార్కెట్ యార్డ్ లో గల సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌లో ఎలాంటి గొడవలు, వివాదాలు లేకుండా వ్యాపారం జరగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలను కాపాడడానికి కృషి చేయాలని తెలిపారు. తప్పుడు తూకాలు, మధ్యవర్తుల మోసాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డ్ చుట్టూ ట్రాఫిక్ సమస్యలు తగ్గించే విధంగా సహకరించాలని కోరారు. సెక్యూరిటీ సిబ్బంది అన్ని గేట్ల వద్ద 24/7 నిఘా పటిష్టపరచాలని,అనుమతి లేని వారిని ఎవరిని అనుమతించకూడదన్నారు. భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట 3వ టౌన్ ఎస్సై హరిబాబు ఉన్నారు.

## టెలికాం మౌలిక సదుపాయాల నిధి లేదన్న కేంద్రం

**దూరప్రాంతాల అభివృద్ధిపై లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**ఖమ్మం, మార్చి 25(నినాదం):**



దేశంలో టెలికాం మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి టెలికాం ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ అమలులో ఉందన్న అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అలాంటి ప్రత్యేక నిధి ప్రస్తుతం లేదని వెల్లడించింది. లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం అడిగిన ప్రశ్నలకు కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానం ఇచ్చారు.

**టి ఐ డి ఎఫ్ లేదు... డి బి ఎన్ ద్వారానే సేవలు**

టెలికాం మౌలిక సదుపాయాల అభివృద్ధికి అనే ప్రత్యేక నిధి లేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే, టెలికమ్యూనికేషన్ చట్టం-2023 ప్రకారం ఏర్పాటు చేసిన డిజిటల్ భారత్ నిధి ద్వారా దేశవ్యాప్తంగా టెలికాం సేవలను అందించేందుకు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

**దూరప్రాంతాలపై దృష్టి**

గ్రామీణ, దూరప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో టెలికాం సేవలను విస్తరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు. సేవలు అందని ప్రాంతాల్లో కనెక్టివిటీ పెంపు దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు.



## ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ హజ్ యాత్ర సాగాలి

**విజయవంతమైన హజ్ యాత్రికుల టీకా శిబిరం**

**నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు టీకాలు**

**నాగర్ కర్నూల్ జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మద్**

**నాగర్ కర్నూల్ మార్చి 25 (నినాదం)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళుతున్న వారికి వైద్య పరీక్షలతో పాటు టీకా శిబిరం నిర్వహించినట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ తెలిపారు. హజ్ యాత్రకు సంబంధించిన నిబంధనలు పాటిస్తూ తమ యాత్రను విజయవంతంగా ముందుకు సాగే విధంగా ప్రతి ఒక్క హజ్ యాత్రికుడు సహకరించాలని జిల్లా అధ్యక్షులు ఫరీద్ అహ్మద్ కోరారు.జిల్లా జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, జిల్లా జిల్లా ఇమ్యునైజేషన్ డాక్టర్ సురేష్ బాబు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ ఓరుగంటి శ్రీనివాసులు, డాక్టర్ సూర్య నారాయణ, ఆర్ఎంఓ డాక్టర్ అజీమ్ తదితరుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలతో పాటు వ్యాక్సినేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శిబిరంలో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న 9 మందికి వైద్య పరీక్షలతో పాటు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హజిత్ సొసైటీ జిల్లా కార్యదర్శి అల్హాజ్ మహమ్మద్ ఇబ్రహీం, ఉపాధ్యక్షులు షంషీర్ ఖాన్, యూసుఫ్ గిలిమి , అబ్దుల్ హక్, ప్రచార కార్యదర్శి షేక్ నూరుల్ హక్, సభ్యులు సయ్యద్, ఎజాజ్ నక్షబంది వల్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్

**గద్వాల ప్రతినిధి మార్చి 25 (నినాదం)**



బుధవారం గద్వాల న్యాయస్థానంలోని ఛాంబర్ లో అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లక్ష్మి తో కలిసి జాతీయ లోక్ అదాలత్ పై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ,ఈనెల 28న శనివారం ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గత సంవత్సరం 2025లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన నాలుగు లోక్ అదాలత్‌ల ద్వారా మొత్తం 32,854 కేసులు విజయవంతంగా పరిష్కరించబడినట్లు తెలిపారు. అలాగే నగదు సంబంధిత కేసుల్లో రూ. 5 కోట్లకు పైగా మొత్తం పరిష్కారం కుదిరినట్లు వివరించారు.ఈ జాతీయ లోక్ అదాలత్‌కు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్,హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి.సామ్ కోషి హాజరుకానున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని,డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ కుదిరితే కోర్టు ఫీజులు తిరిగి చెల్లించబడతాయని పేర్కొన్నారు.వివిధ కారణాలతో గాయపడి లోక్ అదాలత్ కు రాలేని కక్షిదారులు కూడా ఆన్లైన్లో కనిపించి మాట్లాడినా రాజీ కుదురుచడం జరుగుతుందన్నారు.జాతీయ న్యాయ సేవా సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుకు పోయిన పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి విశేష కృషి చేస్తుందన్నారు.రాజీ మార్గం రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు.జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా, సంతోషంగా జీవించాలని కోరారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్



**గద్వాల ప్రతినిధి మార్చి 25 (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ లో మున్సిపల్ కమిషనర్ రాజయ్య అధ్యక్షతన, వైస్ చైర్మన్ సారంద మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగారావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన వడ్డేపల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్లు 10 మంది ఉండగా కేవలం 6 మంది మాత్రమే వచ్చారు మిగతా నలుగురు రాలేదు అని కమిషనర్ను అడిగారు ఈ బడ్జెట్ సమావేశం గూర్చి చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లకి సమాచారం ఇచ్చామని కానీ వారి నుంచి మాకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. అనంతరం అదరపు కలెక్టర్ గత సంవత్సరం మున్సిపాలిటీలో పన్నులు ఎంత వచ్చాయి మిగులు ఎంత ఉంది, కార్మికుల జీతభత్యాల గూర్చి ఆరా తీశారు. అనంతరం ఆయన కొత్త ప్రతిపాదనలపై తీర్మానాలు ఏమైనా ఉన్నాయా అని వారిని అడగగా అందుకు కౌన్సిలర్లు డ్రైనేజీ సిస్టం సిసి రోడ్ల ప్రతిపాదనలు పెట్టాలని వారు తెలిపారు. అందుకు అదనపు కలెక్టర్ మరోసారి మున్సిపల్ బాడీ సమావేశమై చర్చిద్దాం అని అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసే యంత్రం కోసం 25 లక్షల ఖర్చు అవుతుంది జిల్లా కలెక్టర్ తో మాట్లాడి త్వరలోనే ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ పావని , 5వ వార్డు కౌన్సిలర్ చరణ్, 6వ వార్డు కౌన్సిలర్ దేవమ్మ, 9వ వార్డు కౌన్సిలర్ సూరి మరియు 10 వ వార్డు కౌన్సిలర్ తిమ్మప్ప పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు

**జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు.. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి**

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 25 (నినాదం) :**

సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని సీపీ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ, ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకోవడం వల్ల అనవసర రద్దీ, అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఆర్మూరు బస్టాండ్‌లో బస్సులో సీటు కోసం రణం

**యువకుడిపై మూకుమ్మడి దాడి!**

**ఆర్మూరు, మార్చి 25 (నినాదం):**

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల కోసం మహిళలు గొడవ పడటం సాధారణంగా చూస్తుంటాం. కానీ, నిజామాబాద్ జిల్లా ఆర్మూరు బస్టాండ్ లో సీటు కోసం మొదలైన చిన్న తగాదా చివరకు రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసి, ఒక యువకుడిపై మూకుమ్మడి దాడి చేసే వరకు వెళ్లింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.సోమవారం నిర్మల్ నుంచి నిజామాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఈ హైడ్రామా చోటుచేసుకుంది. ఒక ప్రయాణికుడు సీటు కోసం రుమాలు వేశాడు. అయితే, మరో ప్రయాణికుడు ఆ సీట్లో కూర్చోవడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం మొదలైంది.తోటి ప్రయాణికులు జోక్యం చేసుకోవడంతో, గొడవ పడిన ఇద్దరూ శాంతించి అదే సీటులో సర్దుకుని కూర్చున్నారు. సమస్య అక్కడితో ముగిసిందని అందరూ భావించారు. ఇద్దరు ప్రయాణికులు కలిసిపోయినప్పటికీ, బస్సులో ఉన్న మూడో వ్యక్తి తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని రెచ్చగొట్టడంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. "అతనికి సీటు ఎలా ఇస్తావు?" అంటూ వివాదాన్ని పెద్దది చేశాడు. అంతటితో ఆగకుండా, ఆర్మూరులోని తన వర్గానికి చెందిన యువకులకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. బస్సు ఎక్కి బీభత్సం సృష్టిస్తూబస్సు ఆర్మూర్, పెర్కిట్ ఏరియాలోకి రాగానే, సుమారు 10 మంది యువకులు ఒక్కసారిగా బస్సులోకి దూసుకొచ్చారు. ఖర్చీఫ్ వేసిన ప్రయాణికుడిపై కనికరం లేకుండా మూకుమ్మడిగా దాడి చేశారు.గొడవను ఆపేందుకు ప్రయత్నించిన మహిళా ప్రయాణికులపై కూడా సదరు యువకులు పిడిగుద్దులు కురిపించడం అక్కడి వారిని విస్మయానికి గురిచేసింది. చివరకు బస్టాండ్‌లో ఉన్న మిగిలిన ప్రయాణికులు గట్టిగా ప్రతిఘటించడంతో దాడి చేసిన వారు అక్కడి నుండి పారిపోయారు.



**ప్రయాణికుల ఆగ్రహం..**

ఇద్దరు వ్యక్తులు రాజీ పడి కూర్చున్న తర్వాత కూడా, మూడో వ్యక్తి కులం రంగు పులిమి గొడవను సృష్టించడంపై ప్రజలు, ప్రయాణికులు మండిపడుతున్నారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడి పరిస్థితి చూసి ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు ప్రయాణం వర్గాలకు దారితీయడంతో ఉచిత బస్సు పథకం రద్దుచేసి, వృద్ధులకు, వికలాంగులకు, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు మాత్రమే అమలు చేయాలని, ఇలాంటి వర్గాల పరిస్థితి ఏర్పడితే, వివక్ష చూపించేలాంటి వ్యక్తుల పై, మహిళలను సైతం పిడుగుద్దిన, సామాజిక వర్గమంటూ వివక్షత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వత్ర కోరుతున్నారు.

## పశువులకు ముందస్తు టీకాలు వేయించాలి

**గద్వాల ప్రతినిధి మార్చి 25 (నినాదం)**

పశువులకు గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందస్తు టీకాలు వేయించాలని డాక్టర్ స్వరూప రాణి అన్నారు. బుదవారం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బంది వడ్డేపల్లి మండలం బుడమర్స్ లో 36 మంది రైతులకు చెందిన 31 ఎద్దులు, కోడెలు, దూడలు,ఆవులు,142 గేదెలు, దున్నపోతులు, దూడ లు, మొత్తం 173పశువులకు గాలికుంటూ వ్యాధి నిరోధక వేయించామని,టీకాలు వేయడం వల్ల పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగు తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి (వి యల్ ఓ) వర ప్రసాద్, ఎల్. ఎస్. ఏ. లు. షేక్ లతీఫ్, శాంతి, os లు రవికిరణ్, వెంకటమ్మ, కృష్ణ, గోపాల మిత్రులు రాగవేంద్ర, 1 లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.





## కోయచలక హైస్కూల్లో టీ షర్ట్స్ పంపిణీ

**ఖమ్మం, మార్చి 25 (నినాదం):**

హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో కాంపాటి వెంకట బాబు , కేతినేని రవి 120 మంది విద్యార్థులకు టీ షర్టు పంపిణీ కార్యక్రమం జరిగింది. బుధవారం కోయచలక సర్పంచ్ బలుస్పాటి శేషయ్య , ఉప సర్పంచ్ హనుమంతరావు రేగులచలక సర్పంచ్ ఎండపల్లి రమాదేవి , హై స్కూల్ హెచ్ఎం శిరీష , గ్రామ పెద్దలు చెరుకూరి పూర్ణచంద్రరావు , ఎండపల్లి వెంకటేష్ , కేతినేని జీవన్ ,బలుసు పాటి వెంకటేశ్వర్లు, హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

## విజయవంతమైన ఉచిత ఆరోగ్య శిబిరం





**గద్వాల ప్రతినిధి మార్చి 25 (నినాదం )**

ధరూరు మండలంలో ధరూర్ ఓ ఎం ఐ ఎఫ్ (ఆపరేషన్ మెరిసే ఇండియా ఫౌండేషన్) ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ వి అనురాధ అధ్యక్షతన రాష్ట్ర కోఆర్డినేటర్లు శామ్సన్,జిల్లా కోఆర్డినేటర్ నారాయణతో కలసి ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పృథ్వీరాజ్ రోగులకు ఆరోగ్యం పై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం రోగులకు బిపి, బరువు, షుగర్ టెస్ట్ నిర్వహించి వాళ్లకు కావాల్సిన టాబ్లెట్లు టానిక్ లు. ఉచితంగా అందించడం జరిగింది. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, పౌష్టిక ఆహారం, ఆకుకూరలు, తీసుకోవాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని వేసవి కాలంలో ఎక్కువగా నీరు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్ ఓఎమ్ఐఎఫ్ ఆరోగ్య కార్యకర్తలు వృద్ధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జగద్గిరిగుట్టలో బస్ డిపో ఏర్పాటు చేయాలి

## ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలి... బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్






**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం)**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో 2026-27 ల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా అభివృద్ధిపై నగరానికి చెందిన ఎమ్మెల్యేలతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట లో అధునాతన బస్ టెర్మినల్ ను నిర్మించాలి. జగద్గిరిగుట్ట ప్రాంతం నుంచి నగరంతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల లోని వివిధ ప్రాంతాలకు నిత్యం వేలాదిమంది ప్రయాణికులు బస్సు ప్రయాణం చేస్తూ ప్రయాణిస్తూ ఉంటారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి ఇక్కడికి వచ్చే బస్సులు రాత్రి వేళలో హాల్ట్ అవడం వల్ల సరైన సదుపాయాలు లేక రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి. అంతేకాక ప్రయాణికులు వేచి ఉండేందుకు ఎటువంటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జగద్గిరిగుట్ట పైప్ లైన్ రోడ్డులోని సర్వే నెంబర్. 223,224, 237, 238 లోగల ప్రభుత్వ భూమి బస్ డిపోకు అనుగుణంగా ఉండడంవల్ల ఈ ప్రభుత్వ భూమిని డిపోకు కేటాయించి అభివృద్ధి పరచాలి.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయా లకు సరైన ప్రజా రవాణా సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నియోజకవర్గంలోని వివిధ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజా రవాణా లో భాగంగా బాచుపల్లి, నిజాంపేట్ నుంచి సికింద్రాబాద్ ( వయా ప్రగతి నగర్, జేఎన్టీయూ, గండిమైసమ్మ), మెహిదీపట్నం (వయా జేఎన్టీయూ), మియాపూర్ టు కూకట్ పల్లి (వయా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, సాయి నగర్ బాచుపల్లి) మియాపూర్ - సికింద్రాబాద్ (వయా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, సాయి నగర్ బాచుపల్లి) మియాపూర్ టు గండిమైసమ్మ (వయా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, సాయి నగర్ బాచుపల్లి) బాలయ్య నగర్ నుంచి బాలానగర్, కెపిహెచ్బి నుంచి బాలయ్య నగర్ కు బస్సు సదుపాయం ఏర్పాటు చేయాలి. లాల్ సాహెబ్ గూడ నుంచి సికింద్రాబాద్ కు అదనపు బస్సు సర్వీసు నడిపించాలి. నూతన బస్సు సర్వీసు - 224/జి, మియాపూర్ నుంచి మేడ్చల్ వయా ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా అపార్ట్మెంట్స్, బహదూర్ పల్లికి పునః ప్రారంభం - 229ఎల్ నాగులూరు నుంచి మేడ్చల్. బస్సు రూట్ పరిధి పెంపులో భాగంగా బస్ నెంబర్ 195, 195పి , 195 ఎం, జి ( ప్రగతి నగర్ కమాన్ నుంచి మల్లంపేట్ వయా బొడ్డు రాయి, శంభీపూర్)కు బస్ నెంబర్ 229 - సికింద్రాబాద్ - బహదూర్ పల్లి బస్సును బౌరంపేట్ క్రాస్ రోడ్ వరకు పొడిగించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎండి వై నాగిరెడ్డి లకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద వివరించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వినతిపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ త్వరలోనే జగద్గిరిగుట్టలో అధునాతన బస్ టర్మినల్ తో పాటు బస్ డిపో ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించి బస్ డిపో ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటు నగరానికి చెందిన ఎమ్మెల్యేలు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### కరువు, కాటకాలు తొలగించి..
### వర్షాలు కురిసి రైతు మురిసేలా...
# చల్లంగా చూడమ్మా గంగమ్మా

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, మార్చి 25 (నినాదం)**

కరువు, కాటకాలు తొలగించి..సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ప్రజలతో పాటు రైతు మురిసేలా చల్లంగా ఉండేలా చూడమ్మా గంగమ్మ తల్లీ అని వేడుకుంటూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నెత్తిన బోనాలతో ఊరేగారు. కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో బుధవారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు నెత్తిన బోనం ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరి అమ్మ వారికి బోనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గంగమ్మ తల్లి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండి ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని గంగమ్మ తల్లిని వేడుకున్నట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, పైడిమడుగు గ్రామ అధ్యక్షులు మర్రిపల్లి జనార్ధన్, నేమిళ్ల రామ్మోహన్, పల్లికొండ లక్ష్మీనారాయణ, తోకల అక్షయ్, మేకల శ్రీనివాస్, అల్లెప గంగాధర్, బోధనపు కిరణ్,దొమ్మాటి తిరుపతి గౌడ్, ఐలేని జగదీశ్వర్, సోహెల్, గంగపుత్రులు నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగాశ్రీ సీతారామ వసంత నవరాత్రి ఉత్సవాలు



**అల్వాల్, మార్చి 25 (నినాదం):**

శ్రీ సీతారామ సంకీర్తన సంగం ఆధ్వర్యంలో 75వ శ్రీ సీతారామ వసంత నవరాత్రిత్సవంలో భాగంగా బుధవారం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సంకీర్తన సంఘం సభ్యులు కందకట్ల సుదర్శన్ రెడ్డి, పరాంకుశం మాధవ్, వెంకట రామచంద్రరావు, చందిల్ , కె. రవి, రాము, కృష్ణారెడ్డి, రామ్ సింగ్, నాగరాజ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# పరిశ్రమల స్థాపనకు అనుమతులు వేగవంతంగా జారీ చేయాలి

## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**సంగారెడ్డి బ్యూరో , మార్చి 25 ( నినాదం ):-**

పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు వేగవంతంగా జారీ చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశమందిరంలో జిల్లా ఇండస్ట్రీ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు .జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహకాలు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా చర్చించారు. టీజీ ఐపాస్ అనుమతులు, క్లియరెన్సులు, వివిధ ప్రోత్సాహకాల మంజూరు, శాఖల అనుమతుల పరిశీలన, పెండింగ్ దరఖాస్తుల వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... టీజీ ఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత గడువులో పరిష్కరించడంతో పాటు, పెండింగ్ కేసులను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన క్లియర్ చేయాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, నిర్ణీత సమయంలో అనుమతుల ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచి పరిశ్రమలకు అవసరమైన అన్ని అనుమతులు నిర్ణీత సమయంలో అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై చర్చించారు. పరిశ్రమలకు సంబంధించిన కోల్ (బొగ్గు), ఇథనాల్ ముడి పదార్థాల కేటాయింపును కూడా ఈ సందర్భంగా ఆమోదించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ – టీప్రైడ్ నాలుగు సబ్సిడీ ధరఖాస్తులు, హెచ్ఎండీఏ ఐదు ధరఖాస్తులు, రెవెన్యూ శాఖ రెండు ధరఖాస్తులు ఫ్యాక్టరీల శాఖ ఒక దరఖాస్తు , కాలుష్య నియంత్రణ మండలి నాలుగు ధరఖాస్తులు, టీజీఐఐసీ పటాన్‌చెరు మూడు ధరఖాస్తులు, పంచాయతీరాజ్ శాఖ ఒక ధరఖాస్తు ను ఆమోదించబడ్డాయని తెలిపారు . ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ ,టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ విఠల్ ,కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .



# దుబ్బాకలో రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్‌కు సన్మానం

**దుబ్బాక మార్చి 25( నినాదం)**

దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన శ్రీరామ్ సంగీత రవీందర్‌ను రజక సంఘం నూతన పాలకవర్గం ఘనంగా సన్మానించింది. బుధవారం దుబ్బాకలో నిర్వహించిన సమావేశంలో వైస్ చైర్ పర్సన్ ఆస సులోచన స్వామి, 17వ వార్డు కౌన్సిలర్ చాంద్ మియా కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు తమ సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. రజక సంఘం అభివృద్ధిలో వెనుకబడిందని, కొత్త మున్సిపల్ పాలకవర్గం సహకారంతో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, సంఘం సభ్యులు ప్రస్తావించిన సమస్యలను పాలకవర్గంతో చర్చించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రజకుల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. రజక సంఘం నూతన పాలకవర్గం సభ్యులు చైర్ పర్సన్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు కంచర్ల స్వామి, ఉపాధ్యక్షుడు కారంకంటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కంచర్ల శివకుమార్, క్యాషియర్లు కంచర్ల ప్రవీణ్, కారంకంటి రాజు, ప్రచార కార్యదర్శి కంచర్ల నాగరాజు, కార్యవర్గ సభ్యులు వేణు, బాలకృష్ణ, హరి ప్రశాంత్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ మోజులో పడి.. తల్లిని కడతేర్చిన కూతురు

## ప్రియుడి సాయంతో మర్డర్.. ఆపై ఇంట్లోనే పూడ్చి..

### హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో దారుణం ... కేసును చేదించిన జవహర్ నగర్ పోలీసులు



మృతురాలు అంజు


నిందితురాలు ఇషికా

**జవహర్ నగర్, మార్చి 25 (నినాదం):**

సమాజం ఎటు పోతుంది..... బంధాలు బంధుత్వాలు ఏమవుతున్నాయి... కన్న పేగు బంధం విడదీయరాని బంధం అంటారు. అలాంటి బంధాలు ఎటు పోతున్నాయి? అల్లారుముద్దుగా పెంచిన పిల్లలే పెద్దయ్యాక పేగు బంధాన్ని కోపాన్ని పెంచుకుంటున్నారు. ప్రియుడు కోసం ఒకరు, ఆస్తికోసం ఇంకొకరు, ఇలా మానవ బంధాలు మంట కలిసిపోతే ఎలా? తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు అనేక దారుణాలు వెలుగు వెలుగు చూస్తున్నాయి. కౌకూరులో ఘోరం చోటు చేసుకుంది. ప్రియుడి మోజులో పడిన కూతురు కన్నతల్లినే చంపడానికి వెనకాడకుండా ఓ మానవ మృగంలా మారింది. తల్లిని ప్రియుడుతో కలిసి కత్తితో ఛాతిలో పొడిచి ఊపిరాడకుండా చేసి చంపేసి మృతదేహాన్ని ఇంట్లోనే పాతిపెట్టిన హృదయ విధాకర ఘటన కౌకూర్ భరత్ నగర్ లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మల్కాజిగిరి డిసిపి శ్రీధర్, జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం భరత్ నగర్ లో అంజు ఇద్దరు కుమార్తెలతో కలిసి నివసిస్తుంది. పెద్ద కుమార్తె రిషిక కు వివాహమై వేరుగా నివాసం ఉంటుంది. చిన్న కుమార్తె మైనర్ ఇంటర్ వరకు చదువుకుంటున్న క్రమంలోని డిసెంబర్ 2003లోని ప్రేమ లో పడింది. మైనర్ అమ్మాయిని వేధిస్తున్నాడని అక్టోబర్ 2024 జవహర్ నగర్ పోలీస్ స్టేషన్, 2017 బొల్లారం పోలీస్ స్టేషన్లో, మోంటి కుమార్ సింగ్ అలియాస్ రాజ్ (22) పై ఫోక్సో అత్యాచారం కేసులు కూడా నమోదయ్యాయి. జైలు నుండి బయటకు వచ్చిన కుమార్ సింగ్ ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో అంజు ( 40) కుమార్ ను గట్టిగానే మందలించింది. కన్న తల్లిని చంపితేనే ప్రియుడు దక్కుతాడు అనే భ్రమలో పడిన కూతురు ప్రియుడు కుమార్ సింగ్ తో కలిసి 12 మే 2025న అదును కోసం వేచి చూసి అంజు ఇంట్లోకి రాగానే ప్రియుడితో కలిసి కత్తితో బలంగా ఛాతిలో పొడిచి ఊపిరాడకుండా చేసి దారుణంగా చంపేశారు. ఎవరికీ అనుమానం కలగకుండా మృతదేహాన్ని ఇంట్లోనే పాతిపెట్టారు. ఎలుకల కారణంగా నేలకు చదును చేశామని అక్క రోషినిని తప్పుదోవ పట్టించారు. తల్లి అంజు బయటికి వెళ్లిందని పెద్ద కుమార్తెకు ఇషిక నచ్చ చెప్పింది. నెలలు గడుస్తున్నా తల్లి ఇంటికి రాకపోవడంతో పెద్ద కూతురుకు అనుమానం వచ్చి 2025 అక్టోబర్ 17న జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇటీవల ఇషిక ప్రియుడు కుమార్ సింగ్ కలిసి యాదగిరిగుట్టలో పెళ్లి చేసుకుంది. ఇషికకు రెండు నెలల క్రితం కుమారుడు కూడా జన్మించాడు. విచారణలో భాగంగా పోలీసులకు అనుమానం వచ్చి ఇషిక కుమార్ సింగులను తమదైన శైలిలో విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. బుధవారం భరత్ నగర్ లోని నివాసం ఉంటున్న అంజు ఇంటిని పోలీసులు పరిశీలించగా గదిలో పాతిపెట్టిన మృతదేహాన్ని వైద్యుల సమక్షంలో బయటకు తీశారు. నిందితుల నుండి కత్తిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు బుధవారం రిమాండ్ కు తరలించామని తెలిపారు. అదృశ్యం కేసులో చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించిన జవహర్ నగర్ ఎస్సైలను ఉన్నతాధికారులు అభినందించారు.

### పెట్రోల్, డీజిల్ కొరతపై
# వదంతులు నమ్మవద్దు
## దుబ్బాక సీఐ టి. రాజేష్



**దుబ్బాక మార్చి 25( నినాదం)**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని దుబ్బాక సీఐ టి. రాజేష్ సూచించారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా నిల్వలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.బుధవారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ, ఎక్కడా ఇంధన కొరత లేదని, వాహనదారులు ఆందోళన చెందకుండా సాధారణంగా వ్యవహరించాలని కోరారు. వదంతుల కారణంగా పెట్రోల్ బంకుల వద్దకు పరుగులు తీయవద్దని సూచించారు.ఎవరైనా బంకు యజమానులు కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలను ప్రచారం చేసి ప్రజల్లో భయాందోళనలు కలిగించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కేసీఆర్ మిషన్ భగీరథ పథకం..దేశానికే తలమానికం

## మంచినీటి ఎద్దడికి కారణం ప్రభుత్వ అసమర్థతే.. మిషన్ భగీరథ ప్లాంట్ ను సందర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మార్చి 25 (నినాదం)**

కెసిఆర్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం దేశానికే తల మానికమని, మంచినీటి ఎద్దడికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రేవల్లి మండలం గౌరిదేవిపల్లి దగ్గర ఉన్న మిషన్ భగీరథ ప్లాంటును ఆయన సందర్శించి వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శమైన మిషన్ భగీరథ పథకం కెసిఆర్ అమలు చేసి మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. గౌరిదేవిపల్లి మిషన్ భగీరథ పథకం ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లో 17 నియోజకవర్గాలకు వరప్రదాయినిగా నిలిచిందని అన్నారు. కె.ఎల్.ఐ పథకంలో అంతర్భాగమైన ఎల్లూరు రిజర్వాయర్ ద్వారా నీటిని పంపింగ్ చేసి శుద్ధి చేసిన మంచి నీటిని ప్రజలకు అందించామని అన్నారు. దీనికి సమాంతరంగా వనపర్తికి మంచి నీళ్లను అందించే స్కీమ్ కూడా ఇక్కడే ఉందని పేర్కొన్నారు. దేశంలోనే ప్రతిష్ఠ తెచ్చుకున్న మిషన్ భగీరథ పథకానికి నిర్వహణ సామర్థ్యం లేక కరెంట్ కోతలతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.ప్రభుత్వ సమర్థత వల్ల వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు పలుచోట్ల నీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొత్త పథకాలు అమలు చేయలేకపోయిన గతంలో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, భీమన్న, మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శివరామ్ రెడ్డి, వివిధ మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# గూడు లేని నిరుపేదలకు నీడ కల్పనకు ఇందిరమ్మ గూడు

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు




**కోరుట్ల, మార్చి 25 (నినాదం)**

గూడు లేని నిరుపేదల నీడ అనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహ కల్పనకు ప్రజా ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ లో ప్రభుత్వం చొప్పరి లక్ష్మి జయ కృష్ణ లకు ఇందిరమ్మ గృహాన్ని మంజూరు కాగా బుధవారం గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేసిన చొప్పరి లక్ష్మీ జయకృష్ణ లకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేసే పార్టీ అని అన్నారు అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణాలు చేపట్టుకొని సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. అర్హులైనవారికి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల్లో సన్నబియ్యాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, స్థానిక నాయకులు ముక్కెర లింబాద్రి, గుగ్గిల సురేష్ గౌడ్, గోపు సురేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కుటుంబ సభ్యులు చొప్పరి లక్ష్మి జయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ సంక్షోభంలో భారత్ !

సంపాదకీయం

మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్తితులు రాబోతు న్నాయని ప్రధాని మోడీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి. దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్నమ్నాయంగా మనం ఎదగడం లేదు. నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంత కంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్ధం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చన్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించ లేదు. ట్రంప్ అంచనాలు తలికిందులు అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించు కోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించు కోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా`ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి. ప్రజలను అందుకు సన్నద్ధం చేయాలి.

# యుద్ధం ముగింపు కోసం అమెరికా ప్రయత్నాలు

## 15 డిమాండ్స్ ఇరాన్ ముందు పెట్టిన ట్రంప్

## 450 కిలోల యురేనియం అప్పగింత ముఖ్యం

వాషింగ్టన్ : పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో అమెరికా ముమ్మరంగా చర్చలు జరుపుతోంది. ఇందులోభాగంగానే కాల్పుల విరమణ కోసం 15 పాయింట్లతో కూడిన ప్రణాళికను అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. అదే సమయంలో పశ్చిమాసియాకు అదనపు బలగాలను పంపించేందుకు అమెరికా సిద్ధమవుతుండటం గమనార్హం. ఈ శాంతి ప్రణాళికను పాకిస్థాన్ ప్రతినిధుల ద్వారా అమెరికా ఇరాన్ (ఎసజీని)కు పంపించినట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం రాసింది. ఈ సీజ్ ఫైర్ గురించి ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. అయితే, ఈ కథనాలపై వైట్‌హౌస్ నుంచి స్పందన రాలేదు. యుద్ధం ముగింపు కోసం ఈ ప్రణాళికలో టెహ్రాన్‌కు కొన్ని షరతులు విధించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నిలిపివేసే ప్రయత్నంలో భాగంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడిన వివరణాత్మక కాల్పుల విరమణ ప్రతిపాదనను పంపినట్లు తెలుస్తోంది. పలు అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ ప్రణాళికను పాకిస్థాన్‌కు చెందిన మధ్యవర్తుల ద్వారా అందించారని తెలుస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కొత్త చర్చలకు ఆతిథ్యమిచ్చేందుకు కూడా పాకిస్థాన్ ముందుకొచ్చింది. పశ్చిమాసియా ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించిన సుమారు 50వేల మంది సిబ్బందికి తోడు మరో వెయ్యి మంది సైనికులను పంపేందుకు యూఎస్ సైన్యం సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ దౌత్యపరమైన చర్య చోటుచేసుకుంది. కాల్పుల విరమణ ప్రతిపాదనలతో పాటు 2 మెరైన్ ఎక్స్‌పెడిషనరీ యూనిట్లను కూడా పశ్చిమాసియాకు పంపుతోంది అమెరికా. ఇవి సుమారు 5వేల మంది మెరైన్‌లు సహా వేల మంది సైనికులను తీసుకువస్తాయి. మరోవైపు.. ఇరాన్‌పై తమ సైనిక ఒత్తిడిని కొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా చర్యలు తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి. ఈ రీతిలో వాషింగ్టన్ కాల్పుల విరమణ ప్రణాళికను ముందుకు తెస్తుందని ఇజ్రాయెల్ ఊహించలేదని మీడియా కథనాలు నివేదిస్తున్నాయి.యుద్ధాన్ని ముగించేందుకు కఠినమైన షరతులను విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. అందులో యురేనియం శుద్ధిని నిలిపివేయడం, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడం సహా అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించిన యుద్ధ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా కీలక చర్యలున్నాయి.ఇరాన్ తన ప్రస్తుత అణు సామర్థ్యాలను విచ్ఛిన్నం చేయయడం. ఇరాన్ ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని హామీ ఇవ్వడం. ఇరాన్ భూభాగంలో యురేనియం సుసంపన్నం చేయడానికి అనుమతించక పోవడం.సుమారు 450 కిలోల యురేనియం నిల్వలో 60 శాతాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం. నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు కేంద్రాలను కూల్చివేయడం.ఇరాన్ వ్యాప్తంగా ఐఏఈఏకు పూర్తి పారదర్శకత కల్పించడం.ఇరాన్ తన ప్రాంతీయ మధ్యవర్తిత్వ కార్యకలాపాలను నిలిపివేయడం.మిత్రపక్ష మిలీషియాలకు మద్దతును నిలిపివేయడం. హోర్ముజ్ జలసంధిని ప్రపంచవ్యాప్త రవాణాకు తెరిచి ఉంచడం.ఇరాన్ క్షిపణి పరిధిని, పరిమాణాలను పరిమితం చేయడం.భవిష్యత్తులో క్షిపణి వినియోగం కచ్చితంగా ఆత్మరక్షణకు మాత్రమే వినియోగించడం. పైన పేర్కొన్న పలు కీలక ప్రతిపాదనలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్‌కు అమెరికా పంపినట్టు సమాచారం.



# ఎంత మందిని తొక్కుతావు..?

## సీఎం రేవంత్ రెడ్డిపై డైరెక్ట్ ఎటాక్..! రాజీనామా సభలో రెచ్చి పోయిన జీవనరెడ్డి

జగిత్యాల ప్రతినిధి మార్చి 24 నినాదం





నీకు అడ్డం వస్తే తొక్కుతావా..? ఎంతమందిని తొక్కుతావు.? అంటూ సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి జీవన్ రెడ్డి విమర్శల వర్షం కురిపించారు. నాకు పోరాటం కొత్త ఏమి కాదు ఇకనుంచి నిన్ను ఎదిరించడమే పనిగా పెట్టుకుంటానని రాజీనామ సభలో జీవన్ రెడ్డి ఉద్వేగ భరితమైన ప్రసంగం చేశారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్ లో ఏర్పాటుచేసిన జీవన్ రెడ్డి రాజీనామా సభకు దాదాపు 4వేల మంది కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. బండారి గార్డెన్ జనసందోహంగా మారింది. వేదిక పైనుంచి జీవనరెడ్డి 40ఏళ్ల ప్రస్థానం లో మైలు రాళ్లు చెప్పుకుంటూనే ముఖ్యమంత్రిని టార్గెట్ చేశారు. ముఖ్యమంత్రి స్థాయి ఉన్న నాలాంటి సీనియర్లను తొక్కడమే పనిగా పెట్టుకున్నావా అని ఆవేశపూరితంగా ప్రశ్నించారు. నీకు సలహా ఇచ్చే వేం నరేందర్ రెడ్డి ఎవరు ఆయనకు కాంగ్రెస్కు ఉన్న సంబంధమేంటి..? చేసిన సేవ ఏంటి అని ప్రశ్నించారు. భారత్ జోడోయాత్ర సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం గంగ ధరలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ను పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ ను గౌడ్ కలిసినప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో 80 శాతం టికెట్లు నీకే ఇస్తామని నీ సీనియార్టీ కి ఎక్కువ ఎక్కడ భంగం వాటిల్లకుండా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు పూర్తి వ్యతిరేకంగా ఫిరాయింపు ఎమ్మెల్యేకు బీఫాంలో అప్పగించి నాకివ్వాల్సిన బీఫాములపై ఫిరాయింపు ఎమ్మెల్యే పెన్నుతో టిక్కులు పెట్టడం కంటే అవమానం ఇంకేముంటుందని ఆగ్రహించారు. గడిచిన రెండేళ్లలో అడుగడుగున అవమానిస్తూనే మానసిక క్షోభకు గురి చేసిన పాపం కచ్చితంగా తలుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నేను ఏనాడూ పదవుల కోసం ఆశించి గాంధీభవన్ చుట్టూ గాని సెక్రెటేరియట్ చుట్టూ గాని తిరగలేదని జెండా మోసిన కార్యకర్తల హక్కులకు భంగం కలుగుతుంటే ఎలా సమయనం పాటిస్తానని ప్రశ్నించారు. జగిత్యాల మండలం జాబితాపూర్ గంగారెడ్డి అనే కార్యకర్తను దారుణంగా హత్య చేస్తే కనీసం పరామర్శించి ఆ కుటుంబం న్యాయం చేయాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. పార్టీకి రాజీనామా చేస్తున్న సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నామమాత్రంగా వచ్చి ఆనవాయితీగా వెళ్లిపోయారన్నారు. ఇంత జరుగుతున్నా సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదని ముఖ్యమంత్రి స్థాయికి నా స్థాయి సరిపోదా అని ప్రశ్నించారు. బూతులు తిట్టడం రోతలు మాట్లాడడం హోదా అయితే అవి నాకు లేవు అన్నారు. పిసిసి అధ్యక్షునిగా అధిష్టానం నన్ను అనుకున్నప్పుడు నేను ముఖ్యమంత్రి స్థాయికి గల వ్యక్తినే కదా అన్నారు.ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు.. ఈ మానసిక క్షోభ అని నా అభిమానులు కార్యకర్తలు కోరుకుంటేనే రాజీనామాకు సిద్ధపడ్డ అన్నారు. 40 ఏళ్ల ప్రస్థానాన్ని విధి లేని పరిస్థితిలో వీడుతున్న అనే కన్నీటి పర్యంతమయ్యారు.జీవన్ రెడ్డి వెంటే ఉంటామని ముక్తకంఠంతో నినదించిన అభిమానులు..కార్యకర్తల తో సభ హోరెత్తిపోయింది.

### కన్నీరు పెట్టుకున్న కార్యకర్తలు..

కాంగ్రెస్ పార్టీకి శాపనార్థాలు..పెట్టిన కార్యకర్తలు..కాంగ్రెస్ కండువా వేసుకొని.. ఇందిరా భవన్ నుండి అభిమానులు, కార్యకర్తలు, నాయకుల నినాదాల మధ్య స్థానిక జంబి హనుమాన్ ఆలయం వరకు కాలినడక వెళ్ళి కొబ్బరికాయ కాయ కొట్టి, పూజలు చేసి, స్థానిక బండారి గార్డెన్ వరకు వాహనంలో తరలి వెళ్లారు. నా ఈ స్థాయికి మిత్రులు, అభిమానులు, నాయకులు కార్యకర్తలు తోడ్పడ్డారన్నారు.1984 లో కాంగ్రెసు పార్టీ చేరిన.. ఎన్నికల్లో గెలవడం ఓడటం సహజం అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల ఐక్యతకు చిహ్నమన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితిలో సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీ ఐక్యత కు నిదర్శనమన్నారు. 1996 శాసన సభ ఉప ఎన్నికల్లో 1 లక్ష ఓట్లు పోలైతే 54 వేల మెజార్టీ తో గెలుపొందిన.అన్నారు.ఉప ఎన్నికల్లో 73 శాతం ఓట్లతో గెలుపొందిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రంలో లేదన్నారు.

### మెజారిటీ ఉండగా పీరాయింపులు ఎందుకు?

కాంగ్రెస్ పార్టీ 65 స్థానాలు, ఒకటి సీ పీ ఐ 7 గురు ఎం ఐ ఎం సపోర్ట్ ఉండగా.. మెజారిటీ ఉండి కూడా బీ ఆర్ ఎస్ పార్టీ పది స్థానాల్లో ఫిరాయింపులు ప్రోత్సహించారన్నారు.దశాబ్ద కాలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై దౌర్జన్యం చేసిన వారిని మళ్ళీ పార్టీ లో స్థానం కల్పించారన్నారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల ను దోచుకన్నారని ఆవేదన వ్యక్తం చేశారు

### హామీ లు ఉత్తవే..!

విధి లేని పరిస్థితిలో బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నాం. మీ హక్కుల కు భంగం కలుగనివ్వమని కేసి వేణుగోపాల్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారన్నారు జగిత్యాల మార్కెట్ కమిటీ మారు గంగారెడ్డి, రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి నియామకంలో అందరూ ఏకాభిప్రాయం తెలిపారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ను కలసి మార్కెట్ కమిటీ చైర్మన్ ల ప్రతిపాదనలు అందజేయగ వేం నరేంద్ర రెడ్డిని అప్పగించగా..ఏమైంది అని అడిగితే నాది ఏముందీ నాది పోస్ట్ మాన్ ఉద్యోగం సి ఎం ఏది చెప్తే ఆది చేస్తా అన్నారు.సీఎం అమెరికా పర్యటన నుండి తిరిగి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్టుల కోసం రెండో ప్రతిపాదన చేశారన్నారు.

దశాబ్దాల తరబడి నాకు అండగా నిల్చిన నాయకుడు అతి కిరాతకంగా హత్యకు గురైతే నేను స్పందించలా వద్దా...అని ప్రశ్నించారు.ఓ కాంగ్రెస్ కార్యకర్త అతి దారుణంగా నది బజారులో చంపబడితే కనీసం సి ఎం రేవంత్ రెడ్డి ఏం జరిగింది అని కూడా అడుగలేదన్నారు.నా స్థాయి ముఖ్యమంత్రి ఓదార్పు కోరునుకే స్థాయి కాదా..అని నిలదీశారు..

కార్యకర్తల శ్రమతో ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది. కనీసం కార్యకర్తకు అండగా నిల్వల వద్దా. ఈ బాధ జీర్ణించుకోలేక ఏ ఐ సీ సీ కి లేఖా రాసిన.

చనిపోయిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలువలసిన నైతిక బాధ్యత లేదా..అన్నారు

మార్కెట్ కమిటీ ప్రతిపాదన నిలుపకుండా నియామకం చేపడితే బతికి ఉండేవారేమో అన్నారు.

గంగారెడ్డి మరణం లో నాది బాధ్యత ఉంది అని భావిస్తున్న..అన్నారు.

రెండేళ్ళ గడుస్తుంది..మార్కెట్ కమిటీ నియామకం అయితే ఒక టర్మ్ పూర్తి అయ్యేది. ఇంతవరకు దిక్కు లేదన్నారు.

### ఇదేమి.. కాంగ్రెస్..?

కార్యకర్తల హక్కుల హరిస్తుంటే అధిష్టానం సంయమనం పాటించాలి అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా అడ్లూరి లక్ష్మణ్ సాక్షిగా ఉత్తర్వులు జారీ చేయమని చెప్పిన తర్వాత కూడా

అమలు చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. కార్యకర్తలు బలి అవుతుంటే వారికి అండగా నిలవకపోతే పార్టీ లో ఏవిధముగా కొనసాగటం..అన్నారు.దేవాలయాల కమిటీలో,ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలో కూడా మాకు కనీసం సంచారం లేదన్నారు.

బీ ఆర్ ఎస్ పాలనలో అరచకం చేసిన పోలీస్ యంత్రాంగం మళ్ళీ తీసుకువచ్చారన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం మాది అని భావన ఉండాల వద్దా..?

ఒకవైపు స్పీకర్ పరిధి లో బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే ఫిరాయింపు విచారణలో ఉండగా

గాంధీ భవన్ లో స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహ రచన సమావేశంలో ఎమ్మెల్యే సమావేశం కావడం..ఏమిటి అని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అననినాదంతో ముందుకు వెళ్తుంటే..ఒక పార్టీ లో ఎమ్మెల్యే గా గెలిచి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీ ఫారం మీద పోటీ చేయడం దేనికి సంకేతం..అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గంలో ఓడిపోయిందన్నారు.

ఈ వయసులో నాకు బయటకు వెళ్లలని లేదు కానీ అవమానాలు భరిచయలేకనే వెళ్ళున్న అన్నారు.

అభివృద్ధి కోసం సీఎం తో కల్సి పనిచేస్తే పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కరక్టు కాదన్నారు.పీ సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కల్సి ప్రయాణం చేద్దాం అంటారు..20 నెలలుగా నన్ను కించపరుస్తూ.. అడుక్కునే స్థాయికి తీసుకువస్తే ఏం చేయాలి..అన్నారు.మొన్నటి వరకు ప్రభుత్వం మాత్రమే ఎమ్మెల్యేకు అండగా ఉంది అనుకున్న. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూడా జతగా మారిందన్నారు.

### ఇక మిగిలింది ఏముంది..

పదవులు ఇచే శక్తి లేకున్న.. కానీ ఆత్మ గౌరవం కాపాడాల వద్దా అన్నారు.మీనాక్షి నటరాజన్ 80 శాతం మీకే ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.మాట తప్పారు.శాసన మండలి లో ఒంటరి పోరాటం చేసిన.. నేను మంత్రి పదవికి అర్హుడిని కాదా.. సోనియా గాంధీ నిర్ణయం తీసుకున్నారు.. పి సీ సి అధ్యక్షుడిగా నన్ను సోనియా గాంధీ నిర్ణయించుకున్న తర్వాత మారుతుందా..అన్నారు. పెట్టుబడి దారులు నాగార్జునసాగర్ ఉప ఎన్నికలు ఉన్నాయని వాయిదా వేశారన్నారు. పీ సీ సి అధ్యక్ష స్థాయి వ్యక్తిని నియోజక వర్గంలో నా హక్కుల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి తీసుకువచ్చారన్నారు ఎమ్మెల్సి జీవన్ రెడ్డి ఎదగకుండా అణగదొక్కాలని..రేవంత్ రెడ్డి ఆలోచన.మార్చుకో అని హెచ్చరించారు..

ఎదిరించి పోరాటం చేయం నాకు కొత్త కాదు. చంద్రబాబును, కెసిఆర్ ను ఎదిరించి పోరాటం చేసిన.రేవంత్ రెడ్డిను ఎదిరించి పోరాటం చేయడం పెద్ద పనేం కాదన్నారు.ఎదిరొస్తే పోయేది ఏముంది.. ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు.. ఎంతకాలం ఈ మానసిక క్షోభ..అన్నారు నీ అడుగులకు మడుగులు మడుగు లు ఒతేవారు..కావాలి..మీకు ఎదిరించే వారు వద్దు.. రాహు లా గాంధీ ఆలోచనకు అనుగుణంగా నడిచేవాడినిపై అణగదొక్కుంటున్నారన్నారు

### మమ్మల్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదు.

రేవంత్ రెడ్డి కార్యకర్తలను గౌరవించడం తెలుసుకో అని అన్నారు గ

నాలుగు దశాబ్దాలుగా అండగా నిల్చిన కార్యకర్తలు నాకు తోడుగా నిలవాలని కోరుకున్న.రన్నారు.దేవుడు అవకాశం ఇస్తే జగిత్యాలను జాతీయ స్థాయిలో గుర్తు వచ్చేలా అభివృద్ధి చేస్తా..రెండేళ్ళ అవమానాలతో గడిచి పోయిందన్నారు.

మిగిలిన రెండేళ్ల పోరాటం చేద్దాం..అని పిలుపునిచ్చారు.మన హక్కుల కోసం.. ధర్మ కోసం పోరాటం చేద్దాం..... నాకు అండగా నిలువండి.అని కార్యకర్తలను వేడుకున్నారు.

నేను అనుభవించిన మానసిక క్షోభను వ్యక్తం చేసిన..అన్నారు.నేను ముఖ్యమంత్రిని కావలనీ కోరుకోలేదన్నారు.మీ తొక్కుడు భరించలేక.. స్వేచ్ఛ కోరుకుంటున్న..మమ్మల్ని బతుకన్నివ్వండి..అన్నారు.ఇకనైనా కాంగ్రెస్ కార్యకర్తల హక్కుల రక్షిస్తారని కోరుకుంటున్న.అన్నారు.నా తోడు నిలిచేందుకు ముందుకు వచ్చే

వారందరూ చేయి ఏథాలనీ పిలుపునివ్వగా అభిమానుకు, నాయకులు నినాదాలు చేస్తూ చేయి ఎత్తి మద్దతు తెలిపారన్నారు.

రాజీనామా పత్రం విడుదల చేసి, కాంగ్రెస్ పార్టీ కండువా తీసేసి, ఆకు పచ్చ కండువా మెడలో కప్పుకున్నారు.... సభ ఉద్వేగా భారీతంగా సాగగా మహిళ నాయకురాళ్లు కన్నీళ్లు పెట్టుకున్నారు.

### కార్యకర్తలు.. అభిమానులు.. నాయకులు మాట్లాడుతూ..

జీవన్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తాం..

జీవన్ రెడ్డి వెంటే నడుస్తామన్నారు.జగిత్యాల మరో జైత్ర యాత్ర మొదలవుతుందన్నారు.

జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అవమానించిన తీరు పై నిరసన వ్యక్తం చేస్తూ పార్టీ కి రాజీనామా చేస్తున్నాం..మన్నారు.పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ కి అండగా నిలుస్తూ, కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చిన జీవన్ రెడ్డికి మద్దతు నిలుస్తాం..మన్నారు.అధికారంలో ఉన్నప్పుడు పార్టీ వీడడం అంటే ఎంత బాధ ఉంటే వేదుతమో తెలుసుకోవాలని అన్నారు..జీవన్ రెడ్డి వెంట ఉండి సైనికులుగా పోరాటం చేస్తామన్నారు.జగిత్యాల పోరాటాల గడ్డ.. ఎక్కడి నుండి మరో జైత్ర యాత్ర పోరాటం చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన జీవన్ రెడ్డిని అవమాన పరుస్తూ, పార్టీ నుండి వెళ్ళిపోయేలా చేసిన వారికి అదే గతి పడుతుందన్నారు.

40 ఏళ్ల అనుబంధాన్ని తెగ్గేసిన వారికి అదే గతి పడుతుంది.. పార్టీకి కార్యకర్తల కళకళ తలుగుతదని శాపనార్థాలు పెట్టారు.

### రాజీనామా చేసిన నాయకులు..!

జగిత్యాల జిల్లా మండల అధ్యక్షులు

ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఉప సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, జిల్లా ఫిషరీస్ అధ్యక్షుడు, మండల అధ్యక్షులు, వందలాది మంది కార్యకర్తలు, సర్పంచులు, కౌన్సిలర్లు, బతికేపల్లి సర్పంచ్, మండల మాజీ అధ్యక్షులు, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. బీర్పూర్ మాజీ ఎంపీ పీ, యూత్ కాంగ్రెస్ స్టేట్ జెనరల్ సెక్రటరీ పదవితోపాటు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.యూత్ కాంగ్రెస్ జగిత్యాల్ అసెంబ్లీ నియోజక వర్గం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జగిత్యాల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవికి, రాజీనామా.రాష్ట్ర మహిళా కార్యదర్శి రాజీనామా చేశారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

వాషింగ్టన్ : ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంత మొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్ధానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించినప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

### ట్రంప్ మరో కీలక నిర్ణయం

ఇరాన్‌తో శాంతి చర్చలు జరుగుతున్నట్లు చెప్పిన ట్రంప్.. మరో కీలక ఆదేశం ఇచ్చారు. ఇరాన్ భూభాగానికి సమీపంలో రెండు వేల మంది పారాట్రూపర్లను మోహరించారు. ఏ క్షణమైన వాళ్లు దాడికి పాల్పడే అవకాశాలు ఉన్నాయి. భూతల దాడులు చేస్తే తిప్పికొడుతామని ఇరాన్ చెబుతున్న నేపథ్యంలో.. పెంటగాన్ అధికారులు కొత్త ఆదేశాలు జారీ చేశారు. అమెరికన్ ఆర్మీలోని 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన సుమారు 2000 మంది ఎలైట్ బలగాలు అందబాటులో ఉండనున్నాయి. అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాశాయి. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల లోపే విమానాశ్ర యాలను, ఎంబసీలను సీజ్ చేసే సత్తా ఈ దళానికి ఉంటుంది. వీలైనంత మందిని తరలించగలరు కూడా. ఈ వారం చివరలో మరో 2500 మెరైన్లు కూడా గ్రౌండ్ ఆపరేషన్ కోసం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఖర్గ్ దీవిలో ఉన్న ప్రధాన ఆయిల్ ఎగుమతి కేంద్రాన్ని సీజ్ చేయాలన్న ఉద్దేశంతో అమెరికా ఉన్నట్లు భావిస్తున్నారు. దీని కోసమే పారాట్రూపర్లు రెడీ అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌కు సవి పంగా వస్తే అమెరికా సైనికులను ఎలా ఎదుర్కోవాలో తమ దళాలకు తెలుసు అని ఇటీవల ఇరాన్ సీనియర్ మిలిటరీ అడ్వైజర్ అలీ అక్బర్ అహ్మదిన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.

# పోలీస్ కమిషనరేట్ నెలవారీ నేర సమీక్ష సమావేశం

## పెండింగ్ కేసుల వేగవంతమైన పరిష్కారంపై సీపీ గౌష్ ఆలం దృష్టి



**కరీంనగర్, మార్చి 25(నినాదం):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన కమిషనరేట్ కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ విభాగాల అధికారులు తమ పరిధిలోని పెండింగ్ కేసుల వివరాలు సమర్పించి, దర్యాప్తు పురోగతిని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణపై సమగ్రంగా చర్చ జరిగింది.సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, 2024 వరకు పెండింగ్‌లో ఉన్న కేసులు, అలాగే ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆస్తి నేరాలు, మహిళలపై దాడులు, పోక్సో చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా ఆన్‌లైన్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ వినియోగాన్ని పెంచాలని తెలిపారు. సీసీటీవీ కెమెరాల జియో–ట్యాగింగ్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా, ప్రజా పంపిణీ బియ్యం స్మగ్లింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు పెంచి, ట్రాఫిక్ నిర్వహణను మెరుగు పరచాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందే ఫిర్యాదులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో శిక్షణలో ఉన్న ఐపీఎస్ అధికారి సోహం సునీల్, అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# డాల్ఫిన్ ఆసుపత్రి ప్రారంభం

## పాల్గొన్న నటి మెహరీన్ పిర్జాదా

### మహిళలు, చిన్నారుల ఆరోగ్యానికి ఆధునిక సేవలు

**కరీంనగర్, మార్చి 25(నినాదం)** కరీంనగర్‌లోని సుభాష్‌నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన డాల్ఫిన్ ఆసుపత్రిని బుధవారం ప్రముఖ నటి మెహరీన్ పిర్జాదా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం, వివిధ విభాగాలను సందర్శించి సదుపాయాలను పరిశీలించారు. ఈ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు నాణ్యమైన సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కోలగాని శ్రీనివాస్,స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ బి. రమేష్, డాక్టర్ కె. సురేష్ కుమార్, డాక్టర్ కంది ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ ఏ. హృదయ రంజన్, డాక్టర్ హర్ష, డాక్టర్ దీప గంజి, బి. రేణుక, కంది నమ్రత, మేనేజర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల వసూళ్లపై అధికారుల విచారణ



**జమ్మికుంట,మార్చి 25 (నినాదం):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కమిటీ మెంబర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు అంటూ గ్రామానికి చెందిన మొగిలి పాక లక్ష్మణ్, గండి చంద్రమోహన్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశాల మేరకు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, హౌసింగ్ డి ఈఈ శ్రీలత, జమ్మికుంట హౌసింగ్ ఏ ఈ ఐశ్వర్య, విజిలెన్స్ అధికారి బలరాం కోరపల్లి గ్రామపంచాయతీలో ఫిర్యాదారులను , ఇందిరమ్మ కమిటీ మెంబర్లను విచారించారు. ఈ సందర్భంగా వారి వద్ద నుండి పలు విషయాలను గురించి ఆరా తీశారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇందిరమ్మ గృహము మంజూరు కోసం కమిటీ సభ్యులు డబ్బులు డిమాండ్ చేసిన విషయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారించిన అధికారులు తుది నివేదికను తయారుచేసి జిల్లా కలెక్టర్కు అందజేయనున్నట్లు వెల్లడించారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా ముందస్తు శ్రీరామనవమి వేడుకలు

### భక్తి, సంస్కృతి ప్రతిబింబంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు




**కరీంనగర్, మార్చి 25(నినాదం):** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో ముందస్తు శ్రీరామనవమి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా, ప్రేమ–ఆప్యాయతలకు ప్రతిరూపంగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించి దీపప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. శ్రీరాముని ఆరాధన వల్ల కష్టాలు తొలగి విజయాలు సిద్ధిస్తాయని, రామాయణ గ్రంథాన్ని అధ్యయనం చేయడం ద్వారా మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆయన వివరించారు. శ్రీరామనవమి భారతదేశంలో అత్యంత ప్రాధాన్యమైన పండుగగా జరుపుకుంటారని, దేశవ్యాప్తంగా మాత్రమే కాక విదేశాలలో కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లవకుశుల వేషధారణలో "శ్రీరామ చరిత్ర"ను వారు చక్కగా ఆవిష్కరించారు. రామాయణ ఘట్టాలను ప్రదర్శించే సమయంలో విద్యా ర్థులు "జై శ్రీరామ్ నినాదాలతో వేడుకలకు ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణానికి తలంబ్రాలు సిద్ధం



**జమ్మికుంట, మార్చి 25 (నినాదం)** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి భక్తులు గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను సిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కళ్యాణ తలంబ్రాల కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో ఘనంగా ఏర్పాటు చేశారు. అపర భద్రాద్రిలో కొలువుదీరిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం కళ్యాణ తలంబ్రాల వేదన కార్యక్రమం గ్రామ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం వంశీధరాచార్యులు వేదమంత్రోత్సవాల మధ్య నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు,గోటి తో వొలిచిన తంబ్రలు సారే సమర్పించారు. ఇల్లంతకుంట గ్రామానికి చెందిన అప్పల రమాదేవి భక్తిశ్రద్ధలతో స్వామివారికి గోటితో తీసిన తలంబ్రాలను సమర్పించారు. అనంతరం మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు, సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులు బాహ్య మందిర ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇంగిలే రామారావు ఈవో కందుల సుధాకర్, ధర్మకర్తలు మర్రి రామ్ రెడ్డి, కాసం నాగరాజు, పరమేష్ చిరంజీవి,తో పాటు మహిళా భక్తులు మాజీ సర్పంచ్ కంకణాల శ్రీలత, జ్యోతి, భాగ్యలక్ష్మి, రమాదేవి, తోపాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అది బడ్జెట్ కాదు.. అంకెల గారడి..

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**హుస్నాబాద్,మార్చి25(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అనుమానాలను రేకెత్తిస్తోందని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా లేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ విమర్శించారు. బుధవారం ఆయన హుస్నాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. బడ్జెట్‌ను "బోగస్ బడ్జెట్" గా అభివర్ణించారు. ప్రభుత్వం అంకెలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని, ఇది వాస్తవాలకు దూరంగా ఉన్న "అవాస్తవ బడ్జెట్" అని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు బడ్జెట్‌లో సరైన నిధుల కేటాయింపులు లేవని, కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాల అమలుపై స్పష్టత లేదని, బడ్జెట్ ప్రసంగంలో వీటి గురించి సరైన ప్రకటన లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండు ఏళ్లలోనే భారీగా అప్పులు చేసిందని, ఇది రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షనర్లు, సింగరేణి కార్మికులు, మహిళలు, సంక్షేమ రంగాలకు ఈ బడ్జెట్ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధిపై ప్రభుత్వం శ్వేతపత్రం (ఔట్లుక్ వ్యాఖ్యుజావతీ) విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో హామీలు ప్రజలకు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. ఆనాడు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ నిలబె ట్టుకో లేదని మండిపడ్డారు. 420 హామీలు ఇచ్చి కేవలం నామమాత్రంగా కూడా ఒకటి రెండు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రానికి దిక్సూచిగా ఉండాల్సిన ముఖ్యమంత్రి ఇష్టారా జ్యంగా మాట్లాడుతూ.. రాష్ట్ర పరువును బజారు కుడిస్తు న్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్రాన్ని దివాలా తీసింది అని పేర్కొంటూ.. జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువు తీస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తీరు కార ణంగా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందని, రైతులకు మళ్లీ ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. యూరియా బస్తాల కోసం క్యూలైన్‌లో నిలుచోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రికి పరిపాలన తెలియడంలేదని, ఆయన ప్రజలకు రైతులకు యువతకు విద్యార్థులకు భరోసా ఇవ్వలేకపోతున్నారని అన్నారు. గతంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి కనిపిస్తోందికానీ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అప్పులు తప్ప చేసిందేమీ లేదని మండిపడ్డారు. బడ్జెట్లో బడుగు బలహీన వర్గాలను విద్యా రంగాన్ని తీవ్రంగా విస్మరించారని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు

### కంట నీరు పెట్టుకున్న పంచాయతీ కార్మికులు



**జమ్మికుంట మార్చి 25 (నినాదం):** గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా తోటి ఉద్యోగుల పట్ల గౌరవంగా ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే వావిలాల గ్రామపంచాయతీ కార్యదర్శి గుర్రం రాము బదిలీ కావడంతో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పారిశుద్ధ కార్మికులు కంటనీరు పెట్టుకున్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గుర్రం రాము వీడుకోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ కార్మికుల కష్టాన్ని గుర్తించి ఎల్లప్పుడూ గౌరవంగా పలకరిస్తూ తమ సమస్యల పరిష్కారానికి కృషిచేసిన వ్యక్తి అధికారిలా కాకుండా అన్నలా అండగా నిలిచారని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ కొండ అర్జున్ మాట్లాడుతూ కార్యదర్శి రాము హయాంలో ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు, మురుగు కాలువల ప్రక్షాళన పనులు, కార్మికులతో సమన్వయం చేసుకుంటూ పనులను విజయవంతం చేశారని కొనియాడారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గం షాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక లను అందజేశారు.కార్యదర్శి రాము మాట్లాడుతూ కార్మికులతో వావిలాల గ్రామ ప్రజలతో తనకున్న ఆత్మీయతను గుర్తుతెచ్చుకొని భావోద్వేగానికి గురికావడమే కాకుండా జీవితాంతంవారితో ఉన్న ఆత్మీయతను గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు.

# బాల్యం దశ దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులే

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు.. మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్

**కోరుట్ల,మార్చి25(నినాదం):** బాల్యం దశదిశా నిర్దేశకులు ఉపాధ్యాయులేనని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు. కోరుట్ల పట్టణ హాజీపుర ప్రభుత్వ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాలలో బుధవారం వార్షికోత్సవశీ నిర్వహించారు. ఈ వాడుకల్లో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ హాజరై విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. యూత్ సభ్యులు ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేషం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు వాసిద్, సోగ్రాభి, బాబా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గం ఏర్పాటు



**ధర్మపురి మార్చి 25( నినాదం):** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ధర్మపురి యూనిట్‌కు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షురాలు కె. అరుణ, ప్రధాన కార్యదర్శి యు. నారాయణ తెలిపారు.జిల్లా సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొని ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.సంఘ నిబంధనావళి,ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించిన ఈ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు, సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సి కార్యాచరణపై చర్చించారు.ఈ సందర్భంగా సభ్యులందరూ సంఘ బలోపేతానికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. నూతనంగా ఎన్నుకున్న ధర్మపురి కార్యవర్గం సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు.

**ధర్మపురి యూనిట్**

అధ్యక్షులు: కొమ్ము ప్రకాష్ (నీటిపారుదలశాఖ),
ఉపాధ్యక్షురాలు : దికొండ రజిత (వ్యవసాయ శాఖ),
కార్యదర్శి : తోకల అంజయ్య (నీటిపారుదల శాఖ),
సహాయ కార్యదర్శి : అప్పల మహేష్ (రెవెన్యూ శాఖ),
సభ్యురాలు : కుక్కల శ్రీనిధి (విద్యాశాఖ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి జిల్లా బాధ్యులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, కోశాధికారి సతీష్, ఉపాధ్య క్షులు శ్రీనివాస్ తదితర నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోల సంఘానికి కొత్త జిల్లా నాయకత్వం ఏకగ్రీవ ఎన్నిక

### దారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షుడు, సంగేం లక్ష్మణరావు కార్యదర్శిగా బాధ్యతలు



**కరీంనగర్, మార్చి 25(నినాదం):** కరీంనగర్ జిల్లాలో టీఎన్జీవోల సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో కొత్త నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఎం.ఏ. ముజీబ్ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా మాజీ ఉపాధ్యక్షుడు సుద్దాల రాజయ్య గౌడ్ వ్యవహరించారు. రాష్ట్ర కార్యదర్శి రాగి శ్రీనివాస్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా సంగేం లక్ష్మణరావు ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా ఒంటెల రవీందర్ రెడ్డి, ఖజానా దారుడిగా ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి ఎంపికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గంగారపు రమేష్ గౌడ్, ఇరుమల్ల శారద, గోవిందపతి శ్రీనివాస్, సబితా రెడ్డి తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఇతర కార్యవర్గ, స్థాయి కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ప్రకటించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సంఘ ప్రతిష్టను కాపాడుతూ సభ్యుల సంక్షేమానికి కొత్త కార్యవర్గం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన అధికారులకు, నాయకులకు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర, జిల్లా, పట్టణ, గ్రామీణ స్థాయి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలపై ప్రజల్లో చైతన్యం రావాలి

### ప్రజలకు అవగాహన కల్పించేందుకే వైద్య శిబిరం




**జమ్మికుంట,మార్చి25 (నినాదం):** గంగ్రపల్లిలో గతనెల రోజులనుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) గ్రామంలో చేతబడి, బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేరలో ఉదయం నుండి రాత్రివరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ, గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ సారథ్యంలో గంగ్రపల్లిలో చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో పర్యటించడం జరిగిందని వావిలాల ఆరోగ్య కేంద్రం డాక్టర్ వరుణ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వరుణ గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢ నమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగింది. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. బయటికి వెళ్లినప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం సాయంత్రం ఎండలేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్, వైద్యాధికారి డాక్టర్ వరుణ, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటరు అడిదెల మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాము, ఏఎన్ఎం మణెమ్మ, దీపిక ఆశా, కారోబార్ పురుషోత్తం రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వదంతులు నమ్మవద్దు...

### పెట్రోలు, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి..

### అవసరానికి మించి కొనుగోలు చేయొద్దని విజ్ఞప్తి

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, మార్చి 25(నినాదం):** పశ్చిమ ఆసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందన్న వదంతులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఖండించారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోలు బంకుల్లో సరిపడినంత పెట్రోలు, డీజిల్ నిల్వలు ఉన్నాయని, సరఫరా వ్యవస్థ ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందని తెలిపారు.సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు సమాచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. కొరత భయంతో అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయడం, ఇళ్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ విడుదల చేసే అధికారిక సమాచారాన్నే నమ్మాలని, ప్రస్తుతం ఎలాంటి అత్యవసర పరిస్థితి లేదని స్పష్టం చేశారు. వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత.. శరీర దృఢత్వం

### జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

### జెపిఎల్ సీజన్ 3 క్రికెట్ ప్రారంభం



**జమ్మికుంట, మార్చి 25 (నినాదం):** క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు శారీర దృఢత్వం పెరుగుతుందని ప్రతి ఒక్కరూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. బుధవారం జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జెపిఎల్ సీజన్–3 క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ పెంపొందిస్తాయని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో సెల్ఫోన్ చూస్తూ ఎక్కువ సమయం గడుపుతున్నారని దాని ద్వారా ఎన్నో శారీరక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంటర్నెట్ వాడకాన్ని తగ్గించి మైదానంలో నిర్వహించే ఆటల్లో పాల్గొనాలని అప్పుడే యువత ఫిట్ గా ఉంటారని పేర్కొన్నారు. అంతే కాకుండా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏదో ఒక రంగంలో తమ నైపుణ్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రతి రంగంలో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఓటమి చెందిన తిరిగి గెలుపు కోసం ప్రయత్నం చేయాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని వారికి సూచించారు. అనంతరం జమ్మికుంట ప్రీమియం లీగ్ నిర్వాహకులు చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ ,స్థానిక కౌన్సిలర్ దిడ్డి కోమల,దిడ్డి రాము మాచెర్ల రాజు, కందాల రాము, శ్రీనివాస్,రాము క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదేశించే నాయకుడు కాదు ఆచరించే నేత చైర్మన్ ప్రశాంత్

### మురుగు కాలువలోకి దిగి డ్రైనేజీ పరిశీలన.. పట్టణ ప్రథమ పౌరుడిని అభినందిస్తున్న ప్రజలు..





**జమ్మికుంట, మార్చి 25 (నినాదం) :** ప్రస్తుత సమాజంలో రాజకీయంగా ఏ ఒక చిన్న పదవి ఉన్నప్పటికీ తాను నాయకుడిని అని వైట్ అండ్ వైట్ బట్టలు వేసుకొని ప్రజా నాయకుడిని అని చెప్పుకుంటూ తిరుగుతున్న ఈ రోజుల్లో కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రం పెద్ద మున్సిపాలిటీ అయిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ చేసిన పని పట్టణ ప్రజలను విస్మయానికి గురిచేసింది. ప్రశాంత్ కుమార్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన చేస్తున్న పనులు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి.

**సమస్యలపై స్పందిస్తూ...**

మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో ఏదైనా సమస్య ఉందని ఆయన కు ఫోన్ చేసిన మెసేజ్ పంపిన వెంటనే స్పందిస్తూ ఆ వార్డులో తిరుగుతూ ఆ సమస్యకు పరిష్కారం చూపుతున్నాడు. అతిపెద్ద మున్సిపాలిటీకి చైర్మన్ అయినప్పటికీ ప్రజల సమస్యల పరిష్కారమే తనకు ముఖ్యమని హంగు ఆర్భాటాలు చేయాల్సిన అవసరం లేదని మనం పని చేస్తేనే మన సిబ్బంది పని చేస్తారని ఆయన ఒక సందర్భంలో తెలిపారు. రాజకీయాల్లోకి వచ్చింది పదవులు అనుభవించడానికి కాదని ప్రజలకు సేవ చేయాలని ఆ సిద్ధాంతాన్ని నమ్మిన తనను పట్టణ ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకున్నారని అలాంటి ప్రజలకు నేను చేసే సేవ చిన్నది అని అన్నారు.

**ఆదేశాలు జారీ చేయడం కాదు..**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనిలో వర్షకాలంలో వర్షాల కారణంగా డ్రైన్ సమస్య కారణంగా ఇళ్లలో నీరు చేరుతుందని అట్టి సమస్య పరిష్కారం కోసం శ్రీరామ హాస్పిటల్ నుండి అంబేద్కర్ కాలని వెళ్లి అండర్ గ్రౌండ్ డ్రానేజ్ లోపలికి వెళ్ళి డ్రానేజీ పరిస్థితినీ పరిశీలించి హౌసింగ్ బోర్డ్‌ను అతలాకుతలం చేసే ఈ డ్రైనేజీలో పట్టణ ప్రజలు అత్యధికంగా చెత్తను వేస్తున్నా రని దానితో కూడా ఇబ్బం దులు ఎదురవుతు న్నాయని ఇకపై ఈ డ్రైనేజీలో చెత్తను వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుగూరి సురేష్, వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

### భగత్ నగర్ సిద్ధార్థ విద్యార్థులకు

## రాష్ట్రస్థాయి గౌరవం

### గణిత ప్రతిభాశోధన పోటీలో మెడల్స్ సాధించిన ముగ్గురు విద్యార్థులు

### సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి



**కరీంనగర్, మార్చి 25(నినాదం):** భగత్‌నగర్‌లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన గణిత ప్రతిభా శోధన పోటీలో విశిష్ట ప్రతిభ కనబర్చారు. 8వ తరగతి విద్యార్థి డి. హశ్విత్ కుమార్ 3వ స్థానం, 7వ తరగతి విద్యార్థిని కె.దివ్య 4వ స్థానం, 9వ తరగతి విద్యార్థిని ఎస్. హరిచందన 5వ స్థానం సాధించి బంగారు పతకాలు,ప్రశంసాపత్రాలు అందుకున్నారు.పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ,మారుతున్న సమాజంలో పోటీపరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని ఉన్నత విజయాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ స్వప్న శ్రీపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు విజేతలను అభినందించారు.

## వ్యాలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించాలి

**కొల్చారం, మార్చి 25, (నినాదం)** కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వ్యాలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించాలని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కొల్చారం యూనిట్ సభ్యులు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాలిడేషన్ చట్టం ద్వారా పెన్షన్ దారులకు నష్టం జరుగుతుందని ఆ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాస్ చారిని కలిసి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, రాములు, సుధాకర్, సరస్వతి, వీరయ్య, బాగా రెడ్డి, శ్యామల, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.








# సమస్త ప్రాణకోటికి నీళ్లే ప్రాణాధారం

**ప్రకృతిలో లభించే సహజ వనరుల్లో నీరు ఒక భాగం**

**రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్**





**వనపర్తి ప్రతినిధి, మార్చి 25 (నినాదం) :** సమస్త ప్రాణకోటికి నీళ్లే ప్రాణధారమని, ప్రకృతిలో లభించే అతి ముఖ్యమైన సహజ వనరుల్లో నీరు ఒక భాగమని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ అన్నారు. అంతర్జాతీయ నీటి దినోత్సవం మార్చి 22ను పురస్కరించుకొని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో కొత్తకోట మండలం పాలెం గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి రైతు వేదిక వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలందరూ కలిసి నినాదాలు, ప్లకార్డ్స్ పట్టుకొని, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ పరిశ్రమలు, పర్యావరణ వ్యవస్థల సమతుల్యానికి నీళ్లు అత్యంత ఆవశ్యకమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న నీటి కొరత, కాలుష్యం లాంటివి భూమి స్థిరత్వానికి తీవ్ర ముప్పును కలిగిస్తాయని చెప్పారు. నీళ్లు దుర్వినియోగం కాకుండా జాగ్రత్తగా వాడుకోవాలని, నీళ్లే ప్రజలకు జీవన ఆధారమని చెప్పారు. భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత, దాని సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా మార్చి 22న ప్రపంచ జల దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా నీటికి సంబంధించిన సమస్యలను గుర్తించడంతో పాటు నీరు, పారిశుద్ధ్య సంక్షోభాన్ని వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టడమే నేటి దినోత్సవ ఉద్దేశమని చెప్పారు. భూగర్భ జలాలను పెంచుకోవడానికి మన వంతు కృషి చేయాలని, అడవుల్ని పెంచడం, నదుల అనుసంధానం ద్వారా ఆనకట్టలను నిర్మాణం చేయాలని కోరారు. చెరువులు కాపాడుకోవడం తోపాటు కాలుష్యాన్ని తగ్గించాలని, ఇలాంటి చర్యల వల్ల భూగర్భ జలాల పతనాన్ని కొంతమేరకు ఆపుగలుగుతాయని వివరించారు. భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ మనభూమి మీద మూడు వంతుల నీరు ఉన్న అందులో 97% సముద్రపు ఉప్పు నీరే ఉందని, మిగతా మూడు శాతం మంచినీరు ఉందన్నారు. నీటిపారుదల శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో ఇంకుడు గుంతలు, చిన్నపాటి చెరువులు నిర్మించుకోవాలని, వాలుకు అడ్డంగా కాంటూర్ కందకాలు తవ్వి నీటిని భూమిలోకి ఇంకేటట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి భూగర్భ జలాల పరిరక్షణపై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. భూగర్భ జలాల గురించి విద్యార్థులకు డ్రాయింగ్, ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, మెమోంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులను, అతిథులను రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరజ, భూగర్భజల శాఖ జియాలజిస్ట్ ఉమేష్, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ జైపాల్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ మాధవి, మోజర్ల హార్టికల్చర్ స్టాఫ్ మిథిన్, సురేష్, ప్రధానోపాధ్యాయులు ఎస్. భాస్కర్, స్కూల్ టీచర్లు, పంచాయతీ సెక్రటరీ సి. నరేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రదీప్, ఆశా వర్కర్లు, ఆర్డీఎస్ సిబ్బంది శ్రీ లక్ష్మి, కాటమోని అరుణ, మాందాపురం జ్యోతి, సూర్యవంశం మొగులయ్య, సింగారం రామకృష్ణ, ఎడ్విన్, తోట కన్నన్ కుమార్, బి. రమేష్, అనకొండ రాజశేఖర్, కరిష్మా బేగం, ముబిన్, దివ్యభారతి, స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

## ధర్మపురం, మోట్లంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మంత్రి సతీమణి



**అమరచింత, మార్చి 25, (నినాదం):** అమరచింత ఆత్మకూర్ ఉమ్మడి మండలాల్లోని ధర్మపురం మోట్లంపల్లి గ్రామాలలో రాష్ట్రమంత్రి డాక్టర్ వాకిట శ్రీహరి సతీమణి వాకిటి లలిత బుధవారం ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ధర్మపురం గ్రామానికి చెందిన దేవర్ల భాస్కర్, స్వాతి దంపతులకు, అలాగే మోట్లంపల్లి గ్రామానికి చెందిన పద్మ ఎల్లన్న ఇందిరమ్మ లబ్ధిదారులకు మంత్రి కొత్త సతీమణి దుస్తులను అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేసిన దంపతులకు తన భర్త మంత్రి బట్టలు పెట్టడం కొనసాగుతుందని ఆమె అన్నారు. అనంతరం ధర్మపురం గ్రామానికి చెందిన బాధితురాలు పద్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ, 25000 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురం సర్పంచ్ లు దాసరి సావిత్రమ్మ పూర్ణిమ భాయ్ దశరథ్, మార్కెట్ చైర్మన్ రహమతుల్లా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు తులసి రాజ్ యాదవ్, ముదిరాజ్ రమేష్ జింక రవి శ్యాం కుమార్ ప్రకాశం కాంగ్రెస్ కిసాన్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, ధర్మపురం శ్రీనివాసులు, మైపాల్ జగన్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**పెబ్బేరు మార్చి 25 (నినాదం):** విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్పష్టం చేశారు. బుధవారం పెబ్బేరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వంటగది, ఆహార పదార్థాల నిల్వ గదిని పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. సరుకులు వచ్చిన ప్రతిసారీ మెస్ కమిటీకి చెందిన విద్యార్థుల సంతకాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించిన కలెక్టర్, ఆహార పదార్థాల గడువు తేదీలను నిరంతరం పరిశీలించాలని సూచించారు. అనంతరం ఎస్ఎస్సీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, పూర్తి సన్నద్ధతతో పరీక్షలను రాయాలని ప్రోత్సహించారు. ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, అవసరమైన సదుపాయాలపై తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాల పరిశీలన పెబ్బేరు మండల కేంద్రంలోని హరిజనవాడ, చెలిమెల్ల ప్రాంతాల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద ఏబీడీ లిక్కర్ సంస్థ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన అంగన్‌వాడీ భవనాలను కలెక్టర్ పరిశీలించారు. శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల్లో రూ. 35 లక్షల వ్యయంతో 10 అంగన్‌వాడీ కేంద్రాల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ భవనాల్లో త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించిన కలెక్టర్, పోషకాహార లోపంతో ఉన్న పిల్లలు ఎవరూ లేకుండా చూడాలని సూచించారు. అవసరమైతే పిల్లలను ఎన్.ఆర్.సి కు తరలించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఖేలో ఇండియా మైదానం తనిఖీ పెబ్బేరు ఎంపీడీఓ కార్యాలయం సమీపంలోని ఖేలో ఇండియా ఫుట్‌బాల్ మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. తన సొంత నిధులతో రూ. 10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను తనిఖీ చేసి, త్వరలో ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని క్రీడాధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ నివాస్ గౌడ్, జీసీడీఓ శుభలక్ష్మి, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఏబీడీ సంస్థ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రంలో తాళ్ల ఊకల్

**సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్‌ను అభినందించిన ఎస్సై**



**డోర్నకల్ /మరిపెడ మార్చి 25(నినాదం):** నిఘానేత్రంలో మరిపెడ మండలం తాళ్ల ఊకల్ గ్రామపంచాయతీ, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు తాళ్ల ఊకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ తప్పెట్ల శ్రీను సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినందుకుగాను మరిపెడ ఎస్సై వీరభద్ర రావు అభినందించారు. గ్రామాన్ని గంజాయి రహిత గ్రామంగా అభివృద్ధి చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఏలాంటి ప్రభుత్వ నిషేధిత కార్యక్రమాలను గ్రామంలో చేపట్టకూడదన్నారు. నేటి యువత తప్పు దారిలో ప్రయాణించకుండా, సన్మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశ ఏర్పడితే, తప్పులు జరుగుతాయి కావున ఎవరు కూడా అలాంటి దురాశ పడకూడదన్నారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానం చేయడం జరిగింది. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చిన్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

**టీకా కేంద్రాల తనిఖీ**



**పెబ్బేరు, మర్చి 25 (నినాదం):** జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల అమలుపై పర్యవేక్షణను కట్టుదిట్టం చేసిన అధికారులు, పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహిస్తున్న టీకా కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గీతాదేవి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ఆఫీసర్ యశోదా, కలిసి తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు టీకా కార్యక్రమం అమలు తీరును సమీక్షించి, పుట్టిన శిశువుల నుండి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ సమయానికి వ్యాధి నిరోధక టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి టీకా అనంతరం తల్లిదండ్రులకు పూర్తి వివరాలు తెలియజేసి, తదుపరి డోస్ తేదీని స్పష్టంగా సూచించాలని తెలిపారు. అలాగే టీకాలకు సంబంధించిన వివరాలను యూ-విన్, ఎమ్‌సిహెచ్ కిట్లలో వెంటనే నమోదు చేయాలని, ఎన్‌సీడీ, డేటాను ఆలస్యం చేయకుండా అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు ఎండబారిన పడకుండా జాగ్రత్తలు పాటించేలా ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో పబ్లిక్ హెల్త్ నర్స్ లీలమ్మ, హెల్త్ సూపర్వైజర్లు పార్వతి, స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ఏఎన్ఎం శారదతో పాటు ఆశా

## కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**చింతపల్లి, మార్చి 25(నినాదం) :** మండలంలోని కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, నాటికల ద్వారా వారు తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల అభివృద్ధి దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేస్తున్నారని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు. విద్యార్థుల సంఖ్యను 37 నుండి 87కు పెంచడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధన అందిస్తున్నారని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషిని అందరూ ప్రశంసించారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మా రెడ్డి నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్ట మహేష్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రామావత్ లక్ష్మి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మాచారి, ఉప సర్పంచ్ పుప్పాల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

## మోటర్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన పాత సామగ్రి వేలం



**నల్లగొండ ప్రతినిధి, మార్చి25 (నినాదం):** జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన ఉపయోగించకుండా కాలం చెల్లిన పాత టైర్లు, బ్యాటరీలు, ఆయిల్ డ్రమ్స్, ఇనుప విడి భాగాలు మరియు ఇతర సామగ్రిపై బహిరంగ వేలం ప్రక్రియను టెండర్ దారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో వేలం ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ వేలం కార్యక్రమం పూర్తిగా నిబంధనలు, విధివిధానాలు పాటిస్తూ పారదర్శకంగా నిర్వహించబడినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి రమేష్, ఎస్.బి డి.ఎస్.పి మల్లారెడ్డి, ఏ. ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, డి.సి.ఆర్.బి సీఐ శ్రీను మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ సూరప్ప నాయుడు, వెల్ఫేర్ ఆర్.ఐ సంతోష్, మరియు ఇతర అధికారులు సమక్షంలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

## జన గణన (2027)లో పాల్గొనే ఉపాధ్యాయుల విషయంలో పారదర్శకత పాటించాలి

**టీ.ఎస్ యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ**




**మునుగోడు, మార్చి 25 (నినాదం):** మునుగోడు మండలం లోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నరేష్ కి సెన్సెస్ 2027 లో పాల్గొనే సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్ల నియామక ప్రక్రియలో న్యాయబద్ధంగా సీనియార్టీని అనుసరించి, ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న వారికి అదే గ్రామాల్లో విధులు కేటాయించాలనే డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మునుగోడు మండల శాఖ ( టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో నాయకులు మునుగోడు ఎమ్మార్వో నరేష్ కి బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గేర నరసింహ మాట్లాడుతూ, జనగణన వంటి కీలక కార్యక్రమంలో సిబ్బంది నియామకం పారదర్శకంగా, సీనియార్టీ ఆధారంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అదే గ్రామాల్లో విధులు కేటాయిస్తే, పని సమర్థవంతంగా, వేగంగా పూర్తవుతుందని తెలిపారు. అదేవిధంగా, స్థానిక పరిజ్ఞానం వల్ల ప్రజలతో సమన్వయం మెరుగుపడుతుందని, ప్రభుత్వ లక్ష్యాలు సులభంగా సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అందువల్ల, సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్ల నియామకంలో సీనియార్టీని కచ్చితంగా అమలు చేసి, స్థానికతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మార్వో ని కోరినట్లు తెలిపారు. ఈ డిమాండ్‌పై తహ సిల్దార్ నరేశ్ మరియు ఏ ఎస్ ఓ అశోక్ సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గేర నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో, మునుగోడు మండల అధ్యక్షుడు బిక్కుమల్ల రాములు, మండల ప్రధాన కార్యదర్శి పెరిక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు చేనేత కార్మికులు



**అమరచింత, మార్చి 25, (నినాదం):** చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదు లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహా ధర్నాకు చేనేత కార్మి కులు పద్మశాలి సంఘం నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. సందర్భంగా నాయకులు ఒగ్గు రామలింగం, పారుపల్లి సత్యన్న మాట్లాడుతూ చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పండ్, చేనేత భరోసా, రుణమాఫీ చేనేత బీమా వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషియాలని నేటి ధర్నాలో రాష్ట్ర నాయకులు కోరుతారని తెలిపారు. హైదరాబాద్ కు తరలిన వారిలో పద్మశాలి చేనేత కార్మికులు నామాల రవి, దేవేందర్, బాలు ఒగ్గు రవితో పాటు పలువురు ఉన్నారు.

## అంగన్వాడీ భవనానికి భూమిపూజ చేసిన సర్పంచ్ సరిత



**మహాదేవపూర్, మార్చి 25. (నినాదం ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికిస్థానిక సర్పంచ్ వేల్పుల సరితా వెంకటేష్ బుధవారం భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సతీష్, ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు సంతోష్, తేజస్విని, శ్రావణి, దేవిక, మనక్క, గ్రామ కార్యదర్శి స్వాతి, అంగన్వాడీ టీచర్లు సుచరిత, శ్రీకళ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ భవనం నిర్మాణ పనులను నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలోని పిల్లలు, గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందించేలా భవనం ఉపయోగపడుతుందని సర్పంచ్ సరిత వెంకటేష్ అన్నారు.

## అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అన్నప్రసాద వితరణ



**కోదాడ,మార్చి 25(నినాదం):** అనంతగిరి అయ్యప్ప సన్నిధిలో సంక్రాంతి పండగ నుండి ప్రారంభమైన ప్రతి బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం బుధవారం పదకొండవ (11వ) వారపు కార్యక్రమంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నారం వాసి కే. సైదులు -గురమ్మ, సాయినాథ్ మరియు పి. సతీష్ -అర్చన దంపతులు దాతలుగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదం విరాళంగా అందించారు. భక్తులు స్వామిని దర్శించి, అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పందిరి వీరయ్య, మహాలక్ష్మయ్య, అలాగే కొండపల్లి కిషన్ రావు, పొనుగోటి కనకయ్య, పి. నరసింహారావు, శివాజీ నాయక్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## విద్యాప్రమాణాల మెరుగుకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యా ప్రమాణాలను మెరుగుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాటారం మండలం, మేడిపల్లి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహం మరియు భోజన శాలను సమగ్రంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల వసతి గృహం నిర్వహణ, సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల పరిస్థితి తదితర అంశాలపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంపు, బోధన నాణ్యత మెరుగుదల, వసతి గృహాల్లో శుభ్రత పాటించడం, పోషకాహారం సమయానికి అందించడం వంటి విషయాల్లో సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎంపిడిఓ బాబు, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల్లో ఉచిత వైద్య శిబిరం



**వలిగొండ, మార్చి 25 (నినాదం):** మండలంలోని లోతుకుంట గ్రామ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ 99 డేస్ లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరన్న వైద్య బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేసి, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్వాతిబాయ్, శ్రీదేవి, గిరిజ, వేణుమాధవి, రామకృష్ణ, సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు లక్ష్యాలను గ్రౌండింగ్ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి మార్చి 25( నినాదం ) :** ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్నందున బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధామ్య పథకాల తో పాటు, అన్ని పథకాల గ్రౌండింగ్ లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ కోరారు. బుధవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశంలో 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్, డిసెంబర్ 2025 త్రైమాసిక లక్ష్యాల సాధనపై బ్యాంకుల నియంత్రణ అధికారులు, జిల్లా అధికారులతో సమీక్షించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ప్రజల అభివృద్ధికై ప్రభుత్వం పలు పథకాలను బ్యాంకుల సహకారంతో అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి వ్యవసాయ రుణాలు ,చిన్న మధ్యతరగతి ఔత్సాహిక వేత్తలకు ఇచ్చే రుణాలు, టర్మ్ లోన్లు, డి ఆర్ డి ఏ, మెప్మా, ఎస్సి, ఎస్టీ,బీసీ కార్పొరేషన్ల ద్వారా అందించే తదితర రుణాల గ్రౌండింగ్ విషయంలో నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని, పై అన్ని అంశాలపై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు వాటిని సాధించాలని కోరారు. ఆర్బిఐ ఎల్డిఓ గోమతి, నాబార్డ్ డిడిఎమ్ వినయ్, నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ శంకర్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, బ్యాంకుల నియంత్రణ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# 2న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**గ్రామసభ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గ్రామాలలో 4 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ**

**ప్రతి మండలంలో 100 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి**

**పన్నూ వసూళ్ల లక్ష్యాలను గ్రామాలలో 100% చేరుకోవాలి**

**పంచాయతీ,గ్రామీణాభివృద్ధి శాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి రూరల్,మార్చి-25(నినాదం):** ఏప్రిల్ 2 న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని,జిల్లా కలెక్టర్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ,గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాజీవ్ రహదారి పక్కన ఉన్న గ్రామాలలో 4 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి ప్లాస్టిక్, చెత్త ఎక్కడ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామాల లోని ఖాళీ స్థలాలలో,రోడ్ల పై ఎవరు చెత్త వేయకుండా చూడాలని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో పెండింగ్ ఫైల్స్ డిస్పోజ్ చేయాలని అన్నారు. ఏప్రిల్ 2 న జరిగే గ్రామ సభ లో కనీసం 200 మంది గ్రామస్థులు పాల్గొనేలా చూడాలని,గత 2 సం,రాల కాలంలో చేపట్టిన పనులు,ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలియజేయాలని అన్నారు.గ్రామంలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి వంటి పథకాల వల్ల ఎంతమంది లబ్ది జరిగిందో స్పష్టంగా ప్రజలకు తెలియాలని,గ్రామ పంచాయతీకి వచ్చిన ఆర్థిక సంఘం నిధులు వాటిని వినియోగిస్తున్న తీరు వివరించాలని అన్నారు.గ్రామసభ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని అన్నారు.ఏప్రిల్ 16 మండల స్థాయిలో జరిగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ,స్వశక్తి మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని,మండల స్థాయి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే హాజరయ్యే విధంగా ఆహ్వానించాలని అన్నారు.ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రతి మండలం నుంచి కనీసం 100 ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని అన్నారు.నరేగా పనులకు సంబంధించి మెటీరియల్ కాంపోనెంట్ రూ,14 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేసే బిల్లులు ఎవరు ముందు సమర్పిస్తారో వాటిని వెంటనే చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలలో పన్ను వసూలు పై ప్రత్యేక శ్రద్ధ వహించి పన్ను వసూలు లక్ష్యాలను 100% చేరుకోవాలని అన్నారు.ప్రతి వారం ప్రభుత్వ విద్యాసంస్థలు గురుకులాలను సందర్శిస్తూ అక్కడ భోజన నాణ్యతను చెక్ చేయాలని అన్నారు.
ఈ సమావేశంలో జెడ్పి.సీ.ఈ.ఓ. నరేందర్,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,డి.ఆర్.డి.ఓ కాళిందిని,పిడి హౌసింగ్ రాజేశ్వర్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**మంచిర్యాల, మార్చి 25(నినాదం):** జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని మహిళా సమాఖ్యల కొరకు చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమృద్ధిగా పెట్రోల్, డిజిల్ స్టాక్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**భయంతో అనవసరపు కొనుగోలు చేయవద్దు**



**పెద్దపల్లి రూరల్,మార్చి 25(నినాదం):** జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్,డిజిల్ స్టాక్ ఉందని,ప్రజలు అనవసర భయాందోళనకు గురి కావద్దని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో కోరారు.పెట్రోల్,డిజిల్ స్టాక్ పట్ల కొంతమంది అసత్య ప్రచారాలు చేయదం వల్ల ప్రజలలో కొంత భయాందోళన ఉందని,మన జిల్లా పరిధిలో పెట్రోల్ డీజిల్ కు ఎటువంటి కొరత లేదని,ప్రతి పెట్రోల్ బంకు దగ్గర అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు.జిల్లాలో ఉన్న పెట్రోల్ డీజిల్ స్టాక్ పై ఎప్పటికప్పుడు సంబంధిత ఐ.ఓ.సి.ఎల్,బి.పి.సి.ఎల్,హెచ్.పి.సి.ఎల్,ఏజెన్సీ లతో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజలు భయాందోళనతో అధికంగా పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయడం వల్ల పెట్రోల్ బంకుల వద్ద స్టాకు త్వరగా ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంకుల దగ్గర అవసరమైన మేర పెట్రోల్ డీజిల్ ఎప్పటికప్పుడు రీ ఫిల్ చేసేందుకు చర్యలు చేపట్టామని, జిల్లాకు సరఫరా రెగ్యులర్ గా జరుగుతుందని,మన రామగుండం లో ఉన్న ఐ.ఓ.సి. ఎల్,హెచ్.పి.సి.ఎల్ డిపోల నుంచి పెట్రోల్ బంక్ లకు ఎప్పటికప్పుడు రీఫిల్ చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఎవరు అనవసరపు భయాందోళనలకు గురికావద్దని, జిల్లాలు సమృద్ధిగా పెట్రోల్ డీజిల్ స్టాక్ ఉందని కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళాను వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**టాస్క్ సెంటర్ లో జరుగుతున్న జాబ్ మేళా ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి రూరల్,మార్చి 25(నినాదం):** నిరుద్యోగ యువత జాబ్ మేళా ద్వారా వచ్చే ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్ లో జరుగుతున్న జాబ్ మేళాను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అనేక నైపుణ్యం కోర్సులలో శిక్షణ అందిస్తూ వెంటనే మంచి ఎం.ఎన్.సి కంపెనీలలో ఉపాధి లభించేలా కూడా చర్యలు చేపట్టామని అన్నారు.టాస్క్ సెంటర్లో రిజిస్టర్ అయిన నిరుద్యోగులకు తప్పనిసరిగా ఉపాధి అందే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.జాబ్ మేళా కార్యక్రమాలను టాస్క్ సెంటర్లో రెగ్యులర్ గా నిర్వహిస్తున్నామని అన్నారు.నేడు వివిధ కంపెనీల ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందులో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణతో పాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జాబ్ మేళా వంటి కార్యక్రమాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట టాస్క్ సెంటర్ కౌసల్య, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ వాలిడేషన్ యాక్ట్ వెంటనే రద్దు చేయాలి

**అధ్యక్ష, కార్యదర్శి సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్**

**తాసిల్దార్‌కు నిరసన వినతి పత్రం అందజేత**



**సుల్తానాబాద్, మార్చి 25(నినాదం):** విశ్రాంత ఉద్యోగులకు అందించే ప్రయోజనాలను కోత పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పెన్షన్ వాలిడేషన్ యాక్ట్ 2025 ను వెంటనే రద్దు చేయాలని అధ్యక్ష కార్యదర్శులు అల్లం సత్యనా రాయణ, ఎం రాజేంద్రప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సం ఘం పిలుపుమేరకు మండల విశ్రాంత ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తాహసిల్దార్ బషీరుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మా ట్లాడుతూ, ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారదు లుగా పనిచేసి సేవలందించిన తమ జీవి తాలతో చెలగాటమాడుతుండడం ఏ మేరకు సమంజస మని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అల్లం సత్యనారాయణ, కార్యదర్శి ఎం రాజేంద్రప్రసాద్ తోపాటు కోశాధికారి అఫ్జల్ ఖలీల్, ఉపాధ్యక్షుడు కుర్న మైసయ్య, జిల్లా జాయింట్ సెక్రెటరీ వీర లక్ష్మణ్, సరస్వతి, చంద్రమౌళి, వెంక టేశం, వైకుంఠం, ఉల్లంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వెంటనే వేతనాలు ఇవ్వాలి




**మంథని మార్చి 25( నినాదం) :** మంథనిలోని ప్రభుత్వ ఆస్పటల్ మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న పేషంట్ కేర్ సెక్యూరిటీ సానిటరీ సిబ్బందికి రావలసిన రెండు నెలల వేతనాలు ఇవ్వాలని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో హాస్పటల్ సూపరిండెంట్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్పిటల్ కార్మికులకు రెండు నెలల బకాయి వేతనాలు విడుదల చేసిందని కానీ కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఉగాది పండుగ రోజు కార్మిక కుటుంబాలు ఉపవాసం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులు నెల అంతా కష్టపడి పని చేస్తే ఇచ్చే వేతనం కేవలం 7000 రూపాయలు మాత్రమే నని 7000 రూపాయలతో కార్మిక కుటుంబాలు ఎలా బ్రతుకుతాయని ప్రశ్నించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం విడుదల చేసిన రెండు నెలల బకాయి వేతనాలు కాంట్రాక్టర్ నుండి ఇప్పించి వచ్చే కొత్త టెండర్లలో కార్మికుల వేతనాలు పెంచాలని అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు పిఎఫ్ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏల్పుల సురేష్ కార్మికులు చందు రమ స్వరూప రమ్య తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్లు అందజేత

**ఎస్సై చంద్రకుమార్**

**సిఈఐఆర్ పోస్టల్‌తో 4 సెల్ ఫోన్లు గుర్తింపు**

**సుల్తానాబాద్, మార్చి 25(నినాదం):** పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకు అందజేశామని సుల్తానాబా ద్ ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్రెపల్లి గ్రామానికి చెం దిన దీకొండ తిరుపతి, సుద్దాలకు చెందిన కలు వల నరేష్, భూపతి పూర్ కు చెందిన ఆత్రం ప్రకా ష్, గాదె సంపత్ రెడ్డి అను నలుగురు సెల్‌ఫోన్లు పోగొట్టుకొని ఫిర్యాదు చేశారు. పోయిన మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టి స్వాధీనం చేసుకున్నామన్నారు. బుధవారం బాధితులకు అప్పగించామన్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోతే పీఎస్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలోసిఐటియు నాయకులు ఏల్పుల సురేష్, కార్మికులు చందు ,రమ , స్వరూప, రమ్య తదితరులు పాల్గొన్నారు.



## బాసర ఆర్జీయూకేటీ డీఎస్పీగా పి.సాయి కిరణ్ బాధ్యతల స్వీకరణ



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 25 (నినాదం):** నిర్మల్ జిల్లాలోని బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ నూతన డీఎస్పీగా పి. సాయి కిరణ్, ఐపీఎస్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో పాటు నిర్మల్ జిల్లా ఎస్పీ కార్యాలయం జారీ చేసిన మెమోరాండం మేరకు ఆయన ఈ బాధ్యతలను చేపట్టారు. ప్రస్తుతం భైంసా ఎస్‌డిపిఓగా ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్న సాయి కిరణ్, ఇప్పుడు యూనివర్సిటీ భద్రతా విభాగం పర్యవేక్షకుడిగా అదనపు బాధ్యతలను స్వీకరించడం గమనార్హం. ?బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రాంగణంలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు మరియు బోధన, బోధనేతర సిబ్బందికి పూర్తిస్థాయిలో భద్రతా భావాన్ని కల్పించడమే తమ ప్రాథమిక విధి అని పేర్కొన్నారు. యూనివర్సిటీ పరిపాలనా విభాగంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, క్యాంపస్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విధులను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో పోలీస్ శాఖకు యూనివర్సిటీ యాజమాన్యం, విద్యార్థులు మరియు సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవోకు వినతి



**మంథని, మార్చ్ 25 (నినాదం) :** రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంథని ఆర్డిఓ సురేష్ ను బుధవారం రిటైర్డ్ ఉద్యోగులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ముందస్తుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో సురేష్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు సంబంధించినటువంటి గ్రాట్యూటీ, కమ్యూటెషన్ మొత్తం విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ, నాయకులు కె. రామయ్య, కొమ్ము రోజు శ్రీనివాస్, కిషన్ రావు, ఎంఎం రావు, ఎరుకల పోచం, ఖాజా మొయినుద్దీన్, వెంకటరాజం, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విశ్రాంతి ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరై తమ మద్దతు తెలిపారు.

## పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు క్యూ



**మంచిర్యాల, మార్చి 25(నినాదం):** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ దొరకదన్న భయంతో వాహనదారులు బంకులకు క్యూ కట్టారు. కొన్ని బంకుల్లో నో స్టాక్ అని దర్శనం ఇవ్వడంతో భయం వాహన దారుల్లో మరింత పెరిగింది. పెట్రోల్ కోసం ఒక్కసారిగా బంకుల వద్దకు వాహనదారులు చేరారు. బుధవారం జిల్లా కేంద్రంలో పెట్రోల్ డీజిల్ కోసం గంటల కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్రోల్, డీజిల్ కొరతపై వదంతులు నమ్మవద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరానికి మించి ఎవరు ఎక్కువ కొనుగోలు చేయవద్దని సూచించారు. ప్రస్తుతానికి దిగుమతులకు ఎలాంటి ఆటంకాలు లేవని స్పష్టం చేశారు. వాహనదారులు బంకుల వద్ద క్యూ కట్టి సమయం వృధా చేసుకోవద్దని ప్రభుత్వం నిబంధన ప్రకారం సరఫరా సజావుగా జరుగుతుందని స్పష్టం చేశారు.

## 28న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహణ

**ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరు కావచ్చు**

**జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె.శ్రీధర్**



**పెద్దపల్లి రూరల్,మార్చి-25(నినాదం):** మార్చి 28న శనివారం రోజున ఉదయం11గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని,ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె. శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న గైనకాలజీ,ఆప్తామాలజిస్ట్, రేడియాలజీ,ఆర్థోపెడిషియన్,సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ ఎం.బి.బి.ఎస్,పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు మార్చి 28న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు.ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని,సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు,సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు వేతనం రూ,52,351 ఉంటుందని,ఇతర వివరాలకు 8499061999,9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఆసుపత్రి సూపర్డెంట్ డా.కే.శ్రీధర్

## శ్రీరామనవమి శోబయాత్రకు పటిష్ట బందోబస్తు

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**

**డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా**



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 25 (నినాదం):** జిల్లాలో శ్రీరామ నవమి వేడుకలు మరియు శోభాయా త్రలను అత్యంత ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. బుధవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో ఆమె జూమ్ మీటింగ్ ద్వారా బందోబస్తు ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ?శోభాయాత్రల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సమస్యాత్మక మరియు సున్నితమైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక పహారా ఏర్పాటు చేయాలని సూచించారు. శోభాయాత్ర సాగే మార్గాల్లో సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ?ట్రాఫిక్ నియంత్రణ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా రూట్ మ్యాప్‌లను ఖరారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ఆయా ప్రాంతాల్లో రూట్ మార్చ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**మంచిర్యాల, మార్చి 25(నినాదం):** మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేయర్ మధుకర్ పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాల శుభ్రత - ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత అనే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ 31 వ డివిజన్ లో పర్యటించారు. డివిజన్ లో సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,పనుల పురోగతిపై సమీక్షించి అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో 31 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ తాళ్ళ సంపత్ రెడ్డి గారు మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ఆఫీసర్ ,అధికారులు,సిబ్బంది , స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత**



**పెద్దపల్లి రూరల్ మార్చ్ 25(నినాదం):** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుంచాల సునీత కోరారు.బుధవారం తన ఛాంబర్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ భవానితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు.లోక్ అదాలత్ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందుతాయని పేర్కొన్నారు.ఈ నెల 28 న న్యాయస్థాన ప్రాంగణంలో లోక్ అదాలత్ జరుగుతుందని తెలిపారు. రాజీ పద్ధతిలో క్రిమినల్ కేసులు,అన్నిరకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని,తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు.రాజీ కుదిరితే,చెల్లించిన కోర్టు రుసుము,కోర్టు ఫీజు తిరిగి చెల్లిస్తామని పేర్కొన్నారు.క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు,వైవాహిక జీవితం సంబంధిత కేసులు,బ్యాంకు రికవరీ,చెక్ బౌన్స్ కేసులు,రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులపై సంబంధించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరిస్తామని తెలిపారు.రాజీ మార్గం రాజమార్గమని,చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బులను వృధా చేసుకోవద్దని సూచించారు. ప్రజలు తమ సమస్యలను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా సంప్రదించవచ్చని సునీత కుంచాల తెలిపారు.



# ఈ భవనం మన్నికనిచ్చేనా?

## పాత రాళ్లు, మట్టి పెడ్డలతో వివో భవన నిర్మాణం
## మిన్నకున్న అధికారులు.. పర్యవేక్షణ లోపం పై ప్రజల అసంతృప్తి

**కొల్చారం మార్చి 25(నినాదం )**
సహజంగా కాంక్రీటు స్లాబులను ఇసుక, సిమెంటు, రాయి మిశ్రమాలతో కొన్ని సంవత్సరాల పాటు మన్నికగా ఉండేలా భవన్ నిర్మాణం చేపడతారు. కానీ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నిర్మాణం చేపడుతున్న వివో భవనం అందుకు భిన్నంగా ఉంది. ఎప్పటిదో పాత రాళ్లు, మట్టి పెద్దలతో కలిసిపోయిన ఇసుకతో భవన నిర్మాణం చేపడుతున్నారు. మట్టితో కూడిన ఇసుకను నిర్మాణంలో వాడినట్లయితే నిర్మాణం పూర్తయిన కొంతకాలానికే పర్రెలు ఏర్పడి భవనం పటిష్టత దెబ్బతింటుంది. అంతేకాకుండా కొంతకాలానికే శిథిలావస్థకు చేరుకుంటుంది. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణంలో హౌసింగ్ ఏఈ, సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుని భవనాలు ఎక్కువ కాలం మన్నికగా ఉండేలా చర్యలు చేపట్టాలి. కానీ వెంకటాపూర్లో ఇందుకు భిన్నంగా జరుగు



తున్న, నిర్మాణం భీష్మెంటు దశ పూర్తయినప్పటికీ అధికారులు మిన్న కుండడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కాంట్రాక్టర్ ఏదో విధంగా పిట్టగూడు నిర్మించి, ఖర్చులు తగ్గించుకుని డబ్బులు దండుకుంటే సరిపోతదనే దూరంతో నిర్మాణం చేపట్టినట్లు కనిపిస్తుంది. ఈ భవనం ఎంత కాలం నిలుస్తుందో చూడాలని మాట్లాడుకుంటున్నట్లు అక్కడక్కడ వినిపిస్తుంది. అధికారులు సదరు నిర్మాణాన్ని తనిఖీ చేసి నాణ్యమైన ముడి సరుకులతో నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

## వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దు: జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**
జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, బుధవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ, ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకోవడం వల్ల అనవసర రద్దీ, అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారా



లను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# రైతులతో నెగోషియేషన్ కమిటి మీటింగ్ ఏర్పాటు చేయాలే...

## న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**
తాడిచర్ల నుండి కెటిపిపి వరకు ఏర్పాటు చేయనున్న కన్వేయర్ బెల్ట్ ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ విషయంలో భూములు కోల్పోతున్న రైతులతో నెగోషియేషన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, అటవీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, కెటిపిపి ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రాజెక్టు పురోగతిని, భూ సేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు అమలులో భాగంగా ప్రభావితమవుతున్న రైతుల సమస్యలను పరిగణించి, వారికి న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా కొనసాగాలని, రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుని పరిష్కార మార్గాలు కనుగొనేందుకు నెగోషియేషన్ కమిటీ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అందుకుగాను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి సమావేశాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా, భూ సేకరణకు సంబంధించిన రికార్డులు, సర్వే వివరాలు పూర్తిగా సిద్ధం చేసుకుని, ఎలాంటి లోపాలు లేకుండా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, ఎస్ఈ ముత్యాల రావు, సంబంధిత మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట.. మరో భద్రాద్రేనంట!

## నేటి నుండి మహా బ్రహ్మోత్సవాలు.. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి పొన్నం

**జమ్మికుంట, మార్చి 25 (నినాదం):**
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కరీంనగర్ జిల్లాలోని "అపర భద్రాద్రి"గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమై ఏప్రిల్ 6వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నెల 27న జరిగే శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.



### ఆలయ క్షేత్ర మహిమ

త్రేతాయుగంలో శ్రీ సీతారామలక్ష్మణ సమేతుడైన రామచంద్రుడు అరణ్యవాస కాలంలో ఇక్కడ తన తండ్రి దశరథ మహారాజు మరణ వార్త విని తీవ్ర విషాదంలో మునిగిపోయినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న ఇల్లంద వృక్షాల కింద శ్రాద్ధకర్మలు నిర్వహించినట్లు స్థానిక విశ్వాసం. ఆ ఇల్లంద చెట్ల ఆధారంగానే ఈ గ్రామానికి "ఇల్లందకుంట" అనే పేరు వచ్చినట్లు ప్రచారం ఉంది. ఈ ఆలయంలోని స్వామివారి ఉత్సవ మూర్తులకు కూడా స్వయంభూ మూర్తుల్లాగే పుట్టుమచ్చలు ఉండటం ప్రత్యేకతగా భావిస్తారు.

### బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు

మార్చి 25: ఉత్సవమూర్తుల బాహ్య మందిర ప్రవేశం
మార్చి 26: విశ్వక్సేనారాధన, రక్షాబంధనం, అంకురార్పణ, అగ్నిప్రతిష్ట
మార్చి 27: సీతారాముల కళ్యాణ మహోత్సవం
మార్చి 28: పట్టాభిషేకం, శేష వాహన సేవ
మార్చి 29: గరుడ వాహన సేవ
మార్చి 30: హనుమంత వాహన సేవ
మార్చి 31: గజవాహన సేవ



ఏప్రిల్ 1: అశ్వవాహన సేవ, దోపోత్సవం
ఏప్రిల్ 2: సూర్య రథోత్సవం
ఏప్రిల్ 3: చంద్ర రథోత్సవం
ఏప్రిల్ 4: చంద్ర రథోత్సవం ఊరేగింపు
ఏప్రిల్ 5: పుష్పయాగం
ఏప్రిల్ 6: సప్తవర్ణాల ఏకాంత సేవతో ముగింపు

### భక్తులకు భారీ ఏర్పాట్లు

బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలి రానున్న నేపథ్యంలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ చైర్మన్ రామారావు తెలిపారు. ముఖ్యంగా సీతారాముల కల్యాణం రోజున లక్ష మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక క్యూలైన్లు, తాగునీరు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు.

### అన్నప్రసాదానికి రైస్ మిల్లర్ల చేయూత

జమ్మికుంట రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు లక్ష మందికి పైగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు.



ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు

## పెట్రోల్, డీజిల్ సరఫరాపై
# వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, మార్చి 25(నినాదం)**
జిల్లాలో ఇంధన పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ సాగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుని బారులు తీరవద్దని ఆమె సూచించారు.



ఇలాంటి చర్యల వల్ల అనవసరమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడమే కాకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఎస్పీ గారు పేర్కొన్నారు. పెట్రోల్ లేదా డీజిల్ కొరత ఉందంటూ ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే, వారిని గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు. ప్రజలు తమకు అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇంధనాన్ని నిల్వ చేయకూడదని కోరారు. ఎవరైనా అక్రమంగా నిల్వలు చేపడితే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజలందరూ సమన్వయం పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ తెలిపినారు.

# హైదరాబాద్‌లో వారణాసి నిర్మాణం

## రాజమౌళి మూవీ కోసం భారీ సెట్టింగ్

రాజమౌళి అంటేనే ప్రతి విషయంలోనూ ఎంత అదనపు శ్రద్ధ తీసుకుంటారో తెలిసిందే. ఇక సెట్స్‌పై ఆయన విజన్ మరింత ప్రత్యేకం. తాజాగా వైరలవుతోన్న వారణాసి సెట్ ఇమేజ్‌లు మరోసారి జక్కన్న పనితీరును చాటిచెబుతున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి'. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీంతో దీనికి సంబంధించిన చిన్న అప్‌డేట్ కూడా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమా కోసం వేస్తోన్న సెట్ ఇమేజ్‌లు వైరల్‌గా మారాయి. ఈ సినిమా కాశీ నేపథ్యంలో సాగే విషయమని తెలిసిందే. దీంతో కాశీ నగరాన్ని తలపించేలా సెట్‌ను నిర్మిస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని పురాతన నగరం వారణాసిని అచ్చుగుద్దినట్లు చూపించేలా దాదాపు 700 మీ 400 అడుగుల విస్తీర్ణంలో ఈ భారీ సెట్‌ను నిర్మించారు. వారణాసిలోని ప్రతి వీధి, ప్రతి కట్టడాన్ని తలపించేలా దీన్ని రూపొందిస్తున్నారు. వేల సంఖ్యలో రిఫరెన్స్ చిత్రాలను, కచ్చితమైన కొలతలను వాడినట్లు చిత్ర బృందం పేర్కొంది. ఇక ఈ సెట్‌లో రత్నేశ్వర్ మహాదేవ్ ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందట. దీని గోపురం వంపు తిరిగి ఉంటుందని ఈ సెట్‌లో ఆ ఆలయాన్ని కూడా అదే కోణంలో, అదే ఎత్తులో రూపొందిస్తున్నట్లు సమాచారం. నిర్మాణ సమయంలో ఏ చిన్న అలంకరణను, శిల్పకళలను మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కథ త్రేతాయుగం నుంచి 2027 వరకూ సాగను



న్నట్లు తెలుస్తోంది. దీనికి అనుగుణంగా వారణాసి నగరం కాలక్రమేణా ఎలా మారిందో చూపించడానికి సెట్‌లో ప్రత్యేక మార్పులు చేస్తున్నారు. అప్పటి కట్టడాల నంచి నేటి ఆధునిక కాలం వరకు ప్రతీది ప్రత్యేక శ్రద్ధతో నిర్మిస్తున్నట్లు తాజాగా టీమ్ పంచుకున్న ఫొటోలు చూస్తే అర్థమవుతుంది. వారణాసిలోని గంగా నది తీరం, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా హైదరాబాద్‌లో ఒక భారీ సెట్‌ను రాజమౌళి నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. రాజమౌళి తన సినిమాల్లో లొకేషన్లకు ఇచ్చే ప్రాధాన్యత గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో ఒక కీలకమైన సన్నివేశం వారణాసి నేపథ్యంలో సాగుతుందని, అందుకే ఈ భారీ సెట్ పనులు జరుగుతున్నాయని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మహేష్ బాబు ఈ సినిమాలో ఒక సాహసికుడిగా కనిపించబోతున్నారు. గ్లోబ్ ట్రాటింగ్ నేపథ్యంలో సాగే ఈ కథలో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా వారణాసి వంటి పుణ్యక్షేత్రాలను కూడా జోడించడం రాజమౌళి మార్క్ అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రాలలోని గ్రాండియర్ చూస్తుంటే, రాజమౌళి మరోసారి ఇండియన్ సినిమా స్థాయిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పేలా ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం మహేష్ బాబు తన మేకోవర్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. పొడవాటి జుట్టు, గడ్డంతో ఆయన కనిపిస్తున్న లుక్స్ ఇప్పటికే వైరల్ అయ్యాయి. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. మహేశ్ బాబుకి జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తోన్న ఈ చిత్రంలో విలన్‌గా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్న విషయం తెలిసిందే.

# సర్కే చునార్ తేరీ సర్కేలో అశ్లీలం తెలియదు

## దర్శకుడు ప్రేమ్ స్పందన

NINADAM CINEMA

ప్రేమ్ దర్శకత్వంలో రాబోతున్న 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన విషయం తెలిసిందే. అన్ని వేదికల్లోనూ ఈ పాటను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అధికారులను ఆదేశించింది. తాజాగా ఈ పాట వివాదంపై దర్శకుడు ప్రేమ్ స్పందించారు. తనకు కూడా ఆ హిందీ పాట లిరిక్స్ అర్థం తెలియదని అన్నారు. 'ఈ పాట ఐదు భాషల్లో విడుదలైంది. కన్నడలో లిరిక్స్ నేను రాశా. హిందీపై నాకు పట్టులేదు. అందుకే వాటి అర్థం తెలియదు. ప్రస్తుతం దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఒకవైపు యుద్ధం, మరోవైపు గ్యాస్ కొరత.. ఇలాంటి వాటి గురించి చర్చించుకుందాం. అంతేగానీ, ఈ పాటను వివాదం చేయాల్సిన అవసరం లేదు' అని అన్నారు. ఇక ఉద్దేశపూర్వకంగానే దీన్ని వివాదం చేస్తున్నారంటూ వస్తోన్న వార్తలను ప్రేమ్ ఖండించారు. తాను వివాదాలకు దూరంగా ఉంటానన్నారు. ఇది ఎమోషనల్ మూవీ అని.. ఇందులో ఆ పాట కేవలం పార్టీలో భాగంగా సరదాగా ఉంటుందని చెప్పారు.









# ఇన్‌స్టాలోకి అన్నా కొణిదెల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా ఇప్పుడు సోషల్ మీడియాలోకి అడుగుపెట్టి 'అన్నా కొణిదెల'గా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఖాతా ప్రారంభించగానే అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఆమె తొలి పోస్టు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. మొదటి పోస్ట్ సాధారణ పరిచయంకి సంబంధించింది కాగా , రెండో పోస్టులో భర్త పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. తన బయోలో 'రష్యన్ హార్ట్, ఇండియన్ సోల్ అని పేర్కొనడం ద్వారా తన వ్యక్తిత్వాన్ని అందంగా వ్యక్తపరిచారు అన్నా లెజినోవా. రష్యాలో జన్మించిన ఆమె, భారతీయ కుటుంబంలోకి కోడలిగా చేరిన తర్వాత రెండు సంస్కృతుల సమ్మేళనంగా జీవిస్తున్నానని తెలియజేసింది. అలాగే ప్రేమ, కృతజ్ఞతలతో జీవిస్తూ నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని కూడా తన ప్రొఫైల్‌లో తెలియజేశారు.

## నటన పరంగా ఇప్పుడు
# నేను పూర్తిగా సిద్ధం

దర్శకులు మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్‌లు రాశామని చెప్పడమే అతి పెద్ద అవార్డు అంటోంది కథానాయిక మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె హిందీ చిత్రసీమ వెలుపల గుర్తింపు పొందడం గురించి పలు ఆసక్తికరమైన సంగతుల్ని పంచుకుంది. "చిత్ర పరిశ్రమలో నేను ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తున్నాను. బహుశా ఇండస్ట్రీ తొలినాళ్లలో నటన పరంగా నేను రెడీగా లేనేమో. కానీ, ఇప్పుడు నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నాను. మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రాశామని దర్శకులు చెప్పడమే నాకు దక్కిన అతిపెద్ద పురస్కారం. నిజమే నేను చేసిన మొదటి తెలుగు సినిమా 'సీతారామం' బ్లాక్ బస్టర్ అయింది. దాంతో నటిగా నాకు దక్షిణాదిలో మంచి గుర్తింపు దొరికింది. ఆ విధంగానే ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాను. ఇప్పుడు నేను చేస్తున్న 'డెకాయిట్' చిత్రాన్ని తెలుగు, హిందీలో తెరకెక్కిస్తున్నారు. ముందుగా సన్నివేశాల్ని హిందీలో రిహార్సల్ చేయాలనుకునేదాన్ని. ఇప్పుడీ విషయంలో కొంచెం మెరుగుపడ్డాన"ని చెప్పుకొచ్చింది. త్వరలోనే 'డెకాయిట్' చిత్రంలో అడివి శేష్ సరసన తెరపై సందడి చేయడానికి సన్నద్ధమవుతుంది మృణాల్.



# పెద్ది షూటింగ్‌లో చరణ్‌కు గాయం

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఏప్రిల్ 30న ఈ చిత్రం విడుదల కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేసేలా దూసుకుపోతోంది చిత్ర యూనిట్. ప్రజెంట్ హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతోంది. అయితే, ఈ చిత్రానికి సంబంధించిన ఒక కీలకమైన యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న సమయంలో రామ్ చరణ్‌కు గాయం అయినట్టుగా తెలుస్తోంది. ఆయన కంటి సమీపంలో స్వల్ప గాయం అయిందని సమాచారం. ఈ వార్త తెలియగానే అభిమానులు కాస్త ఆందోళన చెందినప్పటికీ, ఇది చాలా చిన్న గాయమని, అభిమానులు భయపడాల్సిన అవసరం లేదని చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787